## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం




JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:188 | ఆదివారం ఫిబ్రవరి 1, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## గగన్‌యాన్.. మానవరహిత మిషన్ కోసం 8వేల టెస్టులు: ఇస్రో




2లో

భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ ప్రాజెక్టులో ఇస్రో కీలక ముందడుగు వేసింది. ప్రాజెక్టులో భాగంగా మానవ రహిత రాకెట్‌ను నింగిలోకి పంపేందుకు సిద్ధమవుతున్నామని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పరీక్షించిన 8వేలకు పైగా ప్రయోగాలు సఫలమయ్యాయని వెల్లడించారు.

## అధికారంలోకి వస్తే.. 45 రోజుల్లో సరిహద్దుల్లో కంచె: అమిత్ షా



2లో

# బడ్జెట్ అంటేనే..
## పన్నులు, రాయితీలు..కోతలు..!

బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు.. కోతలు..కేటాయింపులు అన్న సంగతి తెలిసిందే. అయితే ఎన్ని బడ్జెట్లు వచ్చినా సగటు భారతీయుడి బతుకుమారడం లేదు. ఉద్యం రాక కొందరు, చేసిన అప్పులు తీర్చ లేక కొందరు..పంటలకు గిట్టుబాటు లేక కొందరు రైతులు..పంటల కోసం చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో మౌళికంగా మార్పులు తీసుకుని వచ్చేలా బడ్జెట ప్రభావం చేయలేకపోతోంది. అనేక విధాలుగా చేసే అవకావం ఉన్నా ప్రభుత్వాలు అచేతనంగా ఉంటున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోని బడ్జెట్లు ఎన్ని ప్రవేశ పెట్టినా భారత్ ఆర్థిక ప్రగతి గొ్రతోక బెత్తెడే అన్న చందంగా ఉండిపోతోంది.

పేజి 2లో





## నేటి బడ్జెట్ నిర్మలమ్మకు ప్రత్యేకం



2లో

ఒకే ప్రధాని దగ్గర ఆర్థిక మంత్రిగా రికార్డు



## ఏప్రిల్ 30 నాటికి..
### అయోధ్య రామాలయ పనులు పూర్తి

ఉత్తర్‌ప్రదేశ్ అయోధ్యలోని రామాలయ నిర్మాణానికి చెందిన మిగిలిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఏప్రిల్ 30 నాటికి నిర్మాణ పనులు పూర్తవుతాయని ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు.
విలేకరులతో మిశ్రా మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి ఎల్ అండ్ టీ, టీసీఎస్ కంపెనీలు మూడేళ్ల కాలానికి ఒప్పందం చేసుకున్నాయని తెలిపారు. మిగిలిన పనుల నిమిత్తం కంపెనీలకు చెందిన బృందాలు ఆలయం వద్ద విధులు నిర్వర్తిస్తాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు మొత్తం ఖర్చు రూ.19 వందల కోట్లు అవుతుందని, ఇప్పటివరకు రూ.16 వందల కోట్లు చెల్లించామని వెల్లడించారు. ఏప్రిల్ 30 నాటికి పేపర్ వర్క్, బిల్లు చెల్లింపులు కూడా పూర్తవుతాయన్నారు. ఆ తర్వాత ఆలయం శ్రీరామ జన్మభూమి ఆలయ ట్రస్ట్ పరిధిలోకి వస్తుందన్నారు.నగర శైలిలో నిర్మిస్తోన్న ఈ రామమందిరం 2.7ఎకరాల్లో విస్తరించి ఉంది. 380 అడుగుల పొడవు, 250 అడుగుల వెడల్పు, 161 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మిస్తున్నారు. మొత్తంగా 392 స్తంభాలు, 44 ద్వారాలు ఉంటాయి. అయోధ్యలో రెండేళ్ల క్రితం బాలరాముడి ప్రాణప్రతిష్ఠ జరిగిన సంగతి తెలిసిందే.

## కల్తీ నెయ్యి వ్యవహారాన్ని నడిపించిన వారెవరో తేలాల్సిందే: మంత్రి పయ్యావుల

అమరావతి: తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంలో వైకాపాకు క్లీన్‌చీట్ రాలేదని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. క్లీన్‌చీట్ అంటూ ఆ పార్టీ చేసుకునేది అసత్య ప్రచారమని మండిపడ్డారు. ఈ అంశంపై పయ్యావుల మీడియాతో మాట్లాడారు."లడ్డూ పవిత్రతను కాపాడేందుకు తెదేపా ప్రభుత్వం అనేక నిబంధనలు ప్రవేశపెట్టింది. వైకాపా ప్రభుత్వం వచ్చాక నిబంధనలు సడలించి కల్తీకి బీజం వేసింది. వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్నకు వచ్చిన డబ్బు ఎవరెవరికి వెళ్లిందో తేలాల్సి ఉంది. జంతు అవశేషాలు ఉన్నాయని ఎన్డీడీబీ నిర్ధరణ చేసిన అంశమే సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఇదే అంశం సిట్ అనుబంధ ఛార్జ్‌షీట్ 35వ పేజీలోనూ స్పష్టంగా ఉంది" "కల్తీ నెయ్యి వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు అంత తేలిగ్గా వదలిపెట్టరు.

పేజి 2లో



## ఈ-సైకిళ్ల పంపిణీతో కుప్పంలో చరిత్ర సృష్టించాం: చంద్రబాబు

**గిన్నిస్ రికార్డు:** కుప్పంలో ఒకేసారి 5,555 ఈ-సైకిళ్లను పంపిణీ చేసి చిత్తూరు జిల్లా గిన్నిస్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకుంది.

**డ్వాక్రా మహిళలకు చేయూత:** ఈ సైకిళ్లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా డ్వాక్రా మహిళలకు అందజేశారు.

**స్వయంగా సైకిల్ తొక్కిన సీఎం:** శివపురం నుంచి ప్రజావేదిక వరకు దాదాపు 3 కిలోమీటర్ల మేర చంద్రబాబు స్వయంగా ఈ-సైకిల్‌పై ప్రయాణించి అందరినీ ఉత్సాహపరిచారు.

**ఉచిత ప్రయాణం:** ఇంటిపై ఏర్పాటు చేసుకునే సోలార్ విద్యుత్‌తోనే ఈ సైకిళ్లకు ఛార్జింగ్ చేసుకోవచ్చని, దీనివల్ల పైసా ఖర్చు లేకుండా ప్రయాణించవచ్చని సీఎం పేర్కొన్నారు.



కుప్పం: కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. డ్వాక్రా మహిళలకు ఈ-సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు.
"నూతన చరిత్రకు కుప్పం నుంచి శ్రీకారం చుట్టాం. కుప్పంలో 5,555 ఈ-సైకిళ్లు పంపిణీ చేసి చరిత్ర సృష్టించాం. గిన్నిస్ రికార్డు వచ్చిందని కాదు.. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయి. ఇంటిపై ఉత్పత్తయ్యే విద్యుత్‌తోనే సైకిల్‌కు ఛార్జింగ్ పెట్టుకోవచ్చు. ఈ సూపర్ సైకిల్.. పైసా ఖర్చు లేకుండానే దూసుకెళ్తుంది. సైకిల్‌కు ఓటేశారు.. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాం" అని సీఎం చంద్రబాబు అన్నారు.



**ప్రజావేదికకు సైకిల్‌పై..**
అంతకుముందు శివపురం నుంచి ప్రజావేదిక వరకు ఈ-సైకిళ్ల ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో చంద్రబాబు పాల్గొని దాదాపు 3 కి.మీ ఈ-సైకిల్‌పై వచ్చారు. 5,555 ఈ-సైకిళ్ల పంపిణీ చేపట్టి చిత్తూరు జిల్లా గిన్నిస్ రికార్డు సాధించింది. ఈ మేరకు గిన్నిస్ బుక్ ప్రతినిధులు ప్రకటించారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గిన్నిస్ రికార్డు పత్రాన్ని చిత్తూరు జిల్లా కలెక్టర్ అందుకున్నారు.

## సిట్ నోటీసులపై కెసిఆర్ సమాలోచనలు

**కెటిఆర్, హరీష్ రావులతో పాటు న్యాయనిపుణల సలహాలు**
**సిట్ విచారణకు హాజరుపై తొలగని ప్రతిష్టంభన**



ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ జారీ చేసిన నోటీసులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. నేతలు, న్యాయవాదులతో ఎర్రవల్లిలో సమాలోచనలు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు శుక్రవారం నుంచి ఎర్రవల్లిలోనే ఉన్నారు. ఆదివారం నాటి సిట్ విచారణ అంశంపై చర్చిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలో తాను ఉంటున్న ఇంటికే వచ్చి విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ తోసిపుచ్చిన విషయం తెలిసిందే. పేజి 2లో

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గం: మంత్రి పార్థసారథి

అమరావతి: వైకాపా నేత అంబటి రాంబాబుపై మంత్రి పార్థసారథి, తెదేపా సీనియర్ నేత వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు తండ్రిని ఉద్దేశించి అంబటి చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమని పార్థసారథి విమర్శించారు. "అంబటి రాంబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితి ఏర్పడింది. బేషరతుగా క్షమాపణలు చెప్పాలి" అని డిమాండ్ చేశారు.

పేజి 2లో



## తెలంగాణపై ప్రధానికి చిన్నచూపు..

**ఈసారైనా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి: పొన్నం**



2లో

# తిరుమల లడ్డు ప్రసాదం విషయంలో కూటమి అబద్ధాలకు కోర్టు చెక్

- జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ నేతలు, కార్యకర్తల ప్రత్యేక పూజలు
- మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సూచనలతో నియోజకవర్గ వ్యాప్తంగా కార్యక్రమాల నిర్వహణ
- కూటమి ప్రభుత్వ పాలకుల దుర్బుద్ధి పోయి మంచి బుద్ధి కలగాలని దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు





తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం విషయంలో కూటమి ప్రభుత్వం చేసిన అసత్య ప్రచారాలు కోర్టు నివేదిక ద్వారా నిజం కాదని తేలిన నేపథ్యంలో, వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కావలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సూచనలతో కావలి నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు దేవస్థానాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వ పాలకుల దుర్బుద్ధి పోయి మంచి బుద్ధి కలగాలని, అసత్య ప్రచారాలు చేయకుండా నిజాయితీగా వ్యవహరించే విధంగా వారి మనసులు మారాలని కోరుతూ ప్రార్థనలు చేశారు. దగదర్తి మండలంలోని ఉలవపాళ్ల సమీపంలో ఉన్న దక్షిణాభిముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద ఉదయం 9 గంటలకు పూజలు నిర్వహించారు. అనంతరం బోగోలు మండలంలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని, కావలి పట్టణంలోని కచేరి మిట్ట వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. పూజల అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో, తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం విషయంలో ప్రస్తుత ప్రభుత్వ ప్రతినిధులు గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంపై చేసిన అసత్య ఆరోపణలను ఖండించారు. కోర్టు నివేదిక ద్వారా వెలుగులోకి వచ్చిన నిజాలను ప్రజలకు మీడియా ముఖంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, పట్టణ కేంద్రాల నుంచి వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి నారాయణ స్టైలిష్ ఎంట్రీ

- స్వయంగా ఈ-ట్రాక్టర్ నడిపి తాగునీటి వాహనం ప్రారంభం
- పర్యావరణ హితంగా ఇంటింటికీ మంచినీటి సరఫరా
- ఇరుకైన వీధుల్లోనూ సులభంగా తాగునీరు అందించేలా ప్రయోగం
- నగరపాలక సంస్థపై తగ్గనున్న ఆర్థిక భారం
- సాంకేతికతతో నెల్లూరును ఆదర్శంగా నిలుపుతామన్న మంత్రి





నగర ప్రజల తాగునీటి అవసరాలను తీర్చే క్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ మరో కీలక అడుగు వేసింది. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన 'మొంత్రా ఈ-ట్రాక్టర్' మంచినీటి ట్యాంకర్ వాహనాన్ని రంగనాయకులపేటలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం మంత్రి నారాయణ స్వయంగా డ్రైవర్ సీటులో కూర్చుని, వాటర్ ట్యాంకర్ అనుసంధానించిన ఈ-ట్రాక్టర్ను నడిపి అందరినీ ఉత్సాహపరిచారు.

శబ్దం, పొగ లేని ఈ విద్యుత్ వాహనం ద్వారా నగరంలోని ఇరుకైన సందుల్లో సైతం ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీటిని సరఫరా చేయవచ్చని మంత్రి తెలిపారు. సుమారు 12 లక్షల రూపాయలతో ఈ ఎలక్ట్రిక్ ట్రాక్టర్ను కొనుగోలు చేశారని వివరించారు. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 60 కిలోమీటర్ల వరకు ప్రయాణించి నీటిని సరఫరా చేస్తుందని పేర్కొన్నారు. దీనివల్ల డీజిల్ ఖర్చు ఉండదు కాబట్టి నగరపాలక సంస్థపై ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. నెల్లూరును క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చడంతో పాటు, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయమని తెలిపారు. సాంకేతికతను సామాన్యుడి చెంతకు చేర్చి, నెల్లూరు నగరపాలక సంస్థను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబెడతామని ఈ సందర్భంగా మంత్రి నారాయణ తెలిపారు.

# బడ్జెట్ అంటేనే.. పన్నులు, రాయితీలు..కోతలు..!

మొదటి పేజీ తరువాయి

యన ఆరథిక వ్యవస్థలను అర్థం చేసుకోలేక పోతున్నారు. వచ్చే సంపదను వృధా చేస్తున్నారు. ప్రధానంగా రాజకీయంగా వారి దుబారా ఖర్చులకు ఎక్కువ మొత్తం వృదా అవుతోంది. రాజకీయ నేతల జీతాలు, పెన్షన్ల, విమాన ప్రయాణాలు, అద్దెలు, అలవెన్సులు ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాండంత జాబితా తయారవుతుంది. వీటిలో కోతపెట్టే పని ఏ బడ్జెట్ చేయలేక పోయింది. మోడీ గత 12 ఏళ్లుగా కూడా ఈ పనిచేయలేదు. ఇకముందు చేస్తారన్న గ్యారెంటీ లేదు. రాజకీయ నాయకుల విలాసాలకు ప్రజల డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ప్రజలేమో అధికర ధరలు, పన్నులు, అప్పులతో తిప్పలు పడుతున్నారు. ఇక బడ్జెట్ విషయానికి వస్తే...గతంలో.. సంప్రదాయకంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను ప్రవేశపెట్టేవారు. ఇంగ్లాండ్, భారత్ లలో ఒకేసారి ప్రకటనలు చేయగలిగే వలసరాజ్యాల యుగం నాటి సంప్రదాయంగా ఈ సమయం ఉంది. అయితే భారతదేశం లండన్ సమయం కంటే 4 గంటల 30 నిమిషాలు ముందుంది. కాబట్టి ఇండియాలో సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను సమర్పించడం వల్ల యూకేలో మరుసటి రోజు ఉదయం పూట జరుగుతుంది. అయితే 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. తొలిసారి సమయాన్ని మార్చారు. అప్పటి నుంచి బడ్జెట్‌లను ఉదయం 11 గంటలకు ప్రవేశపెడుతున్నారు. ఒకప్పుడు బడ్జెట్‌ను ఫిబ్రవరి నెల చివరి రోజున ప్రవేశపెట్టేవారు. ఇది బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న ఆచారం. అయితే 2017లో మోదీ ప్రభుత్వం ఈ పాత సంప్రదాయాన్ని మార్చేసింది. నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. మన దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. ఫిబ్రవరి చివరలోబడ్జెట్ ప్రవేశపెడితే, దానిపై చర్చలు ముగిసిన.. నిధులు విడుదలయ్యే సరికి మే లేదా జూన్ నెల వచ్చేది. దీనివల్ల కొత్త పథకాలు ప్రారంభం కావడానికి ఆలస్యమయ్యేది. అందువల్ల ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడితే.. ఏప్రిల్ 1 నాటికి అన్ని పక్రియలు పూర్తవుతాయి. 2017 నుంచి ఈ కారణంతోనే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారు. ఇకపోతే దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం అయినా సంప్రదాయం మేరకు బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంట్ సిద్దంగా ఉంది. వరుసగా 9వసారి ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లలో ఏవైనా మార్పులు ఉంటాయా? అని మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని పెంచుతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటనలు మీ భవిష్యత్తు పొదుపు, పన్ను బాధ్యతలపై నేరుగా ప్రభావం చూపుతాయి. గ్యాస్ సిలిండర్ ధరల సవరణ ప్రతి నెల ఒకటో తేదీన ఆయిల్ కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సమీక్షిస్తాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల్లో వస్తున్న మార్పుల వల్ల ఫిబ్రవరి 1 ఉదయం 6 గంటలకే కొత్త ధరలు వెల్లడికానున్నాయి. కమర్షియల్ సిలిండర్లతో పాటు డొమెస్టిక్ గ్యాస్ ధరలు తగ్గుతాయా లేదా పెరుగుతాయా అనేది నేడు తేలిపోతుంది.బ్యాంకింగ్, సేవింగ్స్ ఖాతాల్లో మార్పులు ఫిబ్రవరి 1 నుంచి ఐసీఐసీఐ , హెచ్‌డిఎఫ్‌సి వంటి ప్రధాన బ్యాంకులు తమ సేవా రుసుములను మార్చుతున్నాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లు, రెంట్ పేమెంట్స్‌పై అదనపు ఛార్జీలు , మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ నియమాలు మారబోతున్నాయి. కొన్ని బ్యాంకులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా సవరించే అవకాశం ఉంది. ఇవన్నీ ఇలావుంటే దేశ ద్రవ్యలోటు 2025 డిసెంబరు చివరకు రూ.8.55 లక్షల కోట్లుగా నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు, జీడీపీలో 4.4శాతం లేదా రూ.15.69 లక్షల కోట్లుగా ఉండొచ్చని కేంద్రం అంచనా వేసింది. ఈ అంచనాల్లో తాజా గణాంకాలు 54.5 శాతానికి సమానం. 2024-25 ఇదే సమయంలో ద్రవ్యలోటు బడ్జెట్ లక్ష్యంలో 56.7 శాతంగా ఉంది. ప్రభుత్వ ఆదాయ, వ్యయాల వ్యత్యాసాన్ని ద్రవ్యలోటుగా పరిగణిస్తారు. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ గణాంకాల ప్రకారం.. డిసెంబరు చివరకు ప్రభుత్వానికి రూ.25.25 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. బడ్జెట్ అంచనాల్లో ఈ మొత్తం 72.2 శాతానికి సమానం. ఇందులో రూ.19.39 లక్షల కోట్లు పన్నుల రూపేణ, రూ.5.39 లక్షల కోట్లు పన్నేతర ఆదాయంగా లభించింది. రుణ రహిత పెట్టుబడి సాధనాల్లో రూ.46,047 కోట్లు సమకూరాయి. ఏప్రిల్- డిసెంబరు నెలల్లో పన్ను ఆదాయంలో వాటా రూపేణ రాష్ట్రాలకు రూ.10.38 లక్షల కోట్లు బదిలీ చేశారు. 2024-25 ఇదే కాలంలో బదిలీ చేసిన మొత్తం కంటే ఇది రూ.1.37 లక్షల కోట్లు అధికం. ఏప్రిల్-డిసెంబరులో మొత్తం ప్రభుత్వ వ్యయాలు రూ.33.8 లక్షల కోట్లకు చేరాయి. బ్జడెట్ అంచనాల్లో ఇవి 66.7 శాతానికి సమానం. ఇందులో రూ.25.93 లక్షల కోట్లు రెవెన్యూ వ్యయాలు కాగా.. రూ.7.87 లక్షల కోట్లు పెట్టుబడి వ్యయాలు. రెవెన్యూ వ్యయాల్లో రూ.9.11 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు, రూ.3.17 లక్షల కోట్లు ప్రధాన రాయితీలకు వెచ్చించారు. ఇంతగా లోటు ఉన్నప్పటికీ ఆదాయం బాగానే ఉంటోంది. అంటే వృధా ఖర్చుల కారణంగా ద్రవ్యలోటు పెరుగుతోంది. దీనికి నిర్మలమ్మ సమాధానం బడ్జెట్‌లో లభిస్తుందా లేదా అన్నది చూడాలి. వృధాఖర్చుల, అనవసర పథకాలు వంటివన్నీ పక్కన పెడితే తప్ప దేశం గట్టెక్కదు.

## తెలంగాణపై ప్రధానికి చిన్నచూపు..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: బడ్జెట్‌లో తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించేలా రాష్ట్ర భాజపా ఎంపీలు కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలన్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు ఏం కావాలో ఎప్పటి నుంచో అడుగుతున్నామని తెలిపారు. తెలంగాణపై ప్రధాని మోదీ చిన్నచూపు చూస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ పుట్టుకనే ప్రధాని మోదీ అవమానించారని విమర్శించారు. ఆర్ఆర్ఆర్, మెట్రోకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు."కేంద్రం నుంచి ఏమీ అడగబోమని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అహంకారంగా మాట్లాడింది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేంద్రంతో సయోధ్య కోరుకుంటోంది. బడ్జెట్‌లో మా ప్రతిపాదనలను కేంద్రం అంగీకరించాల్సిందే. తెలంగాణ ఎంపీలు రాష్ట్రం కోసం పోరాడాలి. భారత ఫ్యూచర్ సిటీకి కేంద్రం సహకరించాలి. రాష్ట్ర పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలపాలి" అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## గగన్‌యాన్.. మానవరహిత మిషన్ కోసం 8వేల టెస్టులు: ఇస్రో

మొదటి పేజీ తరువాయి

విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన వ్యోమగాముల భద్రత దృష్ట్యా మూడు మానవ రహిత రాకెట్‌లను ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామని, గగన్‌యాన్ మిషన్ విజయవంతం చేయడమే అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. రెండో మానవ రహిత రాకెట్ ప్రయోగం ఈ ఏడాది చివరిలో ఉంటుందన్నారు. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టు తుది దశకు చేరిందన్నారు.మానవ సహిత స్పేస్ మిషన్‌లో భాగంగా మార్చిలో 'వ్యోమమిత్ర'రోబోను పంపనున్నారు. 2027లో చేపట్టనున్న గగన్‌యాత్రకు వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా ఎంపికైన సంగతి తెలిసిందే.

## అధికారంలోకి వస్తే.. 45 రోజుల్లో సరిహద్దుల్లో కంచె: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో ప్రయోజనాలు పొందడం కోసం చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించడం, అవినీతిని వ్యవస్థీకృతం చేయడం, సరిహద్దు భద్రతా చర్యలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని మండిపడ్డారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బ్యారక్‌పుర్‌లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన.. తాము అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లో రాష్ట్రంలో సరిహద్దు కంచె వేస్తామన్నారు."పశ్చిమ బెంగాల్‌లో చొరబాట్లు జరుగుతున్న తీరు దేశమంతటికీ ప్రధాన సమస్యగా మారింది. కోర్టు ఆదేశాల తర్వాత కూడా బార్డర్ ఫెన్సింగ్ కోసం బీఎస్‌ఎఫ్‌కు టీఎంసీ ప్రభుత్వం భూమిని కేటాయించడం లేదు. ఎందుకంటే.. చొరబాటుదారులను ఆ పార్టీ ఓటు బ్యాంకుగా చూస్తోంది. రాష్ట్ర పోలీసులు, అధికారులు అక్రమ వలసలను అడ్డుకోవడం లేదు. దీంతో నకిలీ ప్రతాలతో వాళ్లంతా దేశమంతా వెళ్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో దేశ భద్రత కోసం బెంగాల్‌లో భాజపా గెలుపు ఎంతో అవసరం" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గం: మంత్రి పార్థసారథి

మొదటి పేజీ తరువాయి

వారు కూడా ఛీకొడతారు: వర్ల

అంబటి రాంబాబు చరిత్ర ప్రజలకు తెలుసని, సభ్య సమాజం సిగ్గుపడేలా చంద్రబాబు గురించి అంబటి మాట్లాడారని వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి అసభ్య వ్యాఖ్యలు చంద్రబాబు ఔన్నత్యాన్ని ఏమాత్రం తాకలేవని వర్ల అన్నారు. అంబటి మాటలు వింటే అతడికి సభ్యత, సంస్కారాలు లేవని అర్థమవుతుందని విమర్శించారు. అంబటి పదజాలాన్ని అతడి భార్యాబిడ్డలు కూడా ఛీకొడతారని వర్ల రామయ్య వ్యాఖ్యానించారు. భారతి గురించి మాట్లాడిన నేతను అరెస్ట్ చేయించి రిమాండ్‌కు పంపామని.. ఇప్పుడు అంబటిపై ఏం చర్యలు తీసుకుంటారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. వైకాపా రాజకీయ పార్టీనా రౌడీల పార్టీనా అసాంఘిక శక్తులకు అడ్డానా అని వర్ల రామయ్య తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

## నేటి బడ్జెట్ నిర్మలమ్మకు ప్రత్యేకం

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ఆదివారం కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాదితో ఆమె వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వారా మహిళా ఆర్థికమంత్రిగా రికార్డు సాధించనున్నారు. ఇది భారతదేశ పార్లమెంటరీ, ఆర్థిక చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయి. గతంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధిక బడ్జెట్లను(10) ప్రవేశపెట్టిన రికార్డును కలిగి ఉన్నారు. అయితే ఆయన వరుసగా కాకుండా.. వేరు వేరు ప్రధానుల హయాంలో ప్రవేశపెట్టారు. అయితే నిర్మలమ్మ బడ్జెట్‌లో మెరుపులు ఉంటాయా...కొరడా దెబ్బలు తప్పవా అన్న దాని కోసం దేశం ఎదురు చూస్తోంది. ప్రపంచ ఆర్థిక మందగమనం నేపథ్యంలో బడ్జెట్‌పై ఊహాగానాలు చెలరేగుతున్నాయి. 1959-64లో ఆర్థిక మంత్రిగా మొరార్జీ దేశాయ్ మొత్తం 6 బడ్జెట్ లను, 1967-69 మధ్య 4 బడ్జెట్ లను సమర్పించారు. మాజీ ఆర్థిక మంత్రులు పి.చిదంబరం తొమ్మిది, ప్రణబ్ ముఖర్జీ ఎనిమిది బడ్జెట్ లను సమర్పించారు. వీరిద్దరూ వేరు వేరు ప్రధానుల హయాంలలో ఈ బడ్జెట్ లను ప్రవేశ పెట్టారు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో వరుసగా 9బడ్జెట్ లను ప్రవేశపెట్టి.. ఒకే ప్రధాని హయాంలో అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా సీతారామన్ చరిత్ర సృష్టించనున్నారు. 2020 ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రజెంటేషన్ 2 గంటల 42 నిమిషాల పాటు చేసి అత్యంత పొడవైన బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డును నెలకొల్పారు. ఆ సమయంలో ఇంకా రెండు పేజీలు మిగిలి ఉండగానే తన ప్రసంగాన్ని ముగించారు. 1977లో హిరుభాయ్ ముల్జీభాయ్ పటేల్ చేసిన తాత్కాలిక బ్జడెట్ ప్రసంగం ఇప్పటివరకు అతి చిన్నదిగా ఉంది. ఇందులో 800 పదాలు మాత్రమే ఉంటాయి.

## సిట్ నోటీసులపై కెసిఆర్ సమాలోచనలు

మొదటి పేజీ తరువాయి

అక్కడకు రాలేమని చెబుతూ హైదరాబాద్‌లోనే విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో విచారణకు అందుబాటులో ఉండాలని పేర్కొంది. దీంతో ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద హడావుడి నెలకొంది. సిట్ నోటీసులపై మాజీ సీఎం కేసీఆర్ సమాలోచనలు జరుపుతున్నారు. నందినగర్ నివాసంలో సిట్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేదా అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతుంది. ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో తనని విచారించవచ్చున్న విజ్ఞప్తిని తిరస్కరించి నందినగర్ కే రావాలని సిట్ అధికారులు అంటున్నారు. సిట్ నోటీసులపై న్యాయ నిపుణుల సలహా తీసుకున్న అనంతరం కేసీఆర్ తీసుకుబోయే నిర్ణయంపై ఉత్కంఠ చెలరేగుతుంది. .అయితే ఇప్పటికే మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డిలతో గులబీ బాస్ కేసీఆర్ సమావేశం అయ్యారు. ఫామ్ హౌస్ లోనే కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులు ఉన్నారు. నేడు మరోసారి బిఆర్ఎస్ కీలక నేతలతో కెసిఆర్ సమావేశం సమావేశం అయ్యారు. మరోవైపు ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ పార్టీలో చేరికల ప్రోగ్రాం కొనసాగుతుంది. కేటీఆర్ సమక్షంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పార్టీ కండువా కప్పుకోనున్నారు.

## కల్తీ నెయ్యి వ్యవహారాన్ని నడిపించిన వారెవరో తేలాల్సిందే: మంత్రి పయ్యావుల

మొదటి పేజీ తరువాయి

ఈ వ్యవహారాన్ని నడిపించిన వారెవరో తేలాల్సిందే. సీఎం కుప్పం పర్యటన అనంతరం కఠిన చర్యలు తీసుకుంటారు. తిరుమలలో ప్రక్షాళన కొనసాగాల్సిందే. కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇంకా చాలా అంశాలు బయటకు రావాల్సి ఉంది. నెయ్యి కల్తీ జరిగిందని 2022లోనే తేల్చారు. ఆ నివేదికను తొక్కిపెట్టి అప్పటి వైకాపా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎందుకు చర్యలు తీసుకోలేదో ఆ పార్టీ సమాధానం చెప్పాలి. దేవదేవుడి పట్ల వారికి నమ్మకం లేదనుకోవాలా" అని మంత్రి పయ్యావుల అన్నారు.

# మరో గ్రంథాలయ ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

**●తెలుగు సాహితి వేత్త, కవి, డా, ఎర్ర హరికిషన్**

జనవరి 31 జన సముద్రశీ న్యూస్ తుంగతుర్తి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని మండల రిసోర్స్ కేంద్రం లో పుస్తక పఠనం ద్వారానే విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని, పుస్తకాలు బతుకు దెరువును ఇస్తాయని ప్రముఖ కవి, రచయిత డా. యర్ర హరికిషన్ అన్నారు. శనివారంనాడు జరిగిన ఒక సాహితీ సమావేశంలో ఫిబ్రవరి ఒకటో తారీకు హైదరాబాదు నుండి అమరావతి వరకు జరిగే మరో గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర పోస్టర్ను ఆవిష్కరిస్తూ మాట్లాడారు.

మరో గ్రంథాలయ ఉద్యమ కమిటీ సభ్యులు, పిల్లలమర్రి పినవీరభద్ర కళాపీఠం గ్రంథాలయం వ్యవస్థాపకులు శీల అవిలేను




మాట్లాడుతూ.. నెత్తిన పుస్తకాల మూట పెట్టుకొని గ్రంథాలయ ఉద్యమాన్ని చేపట్టి, దేశోద్ధారక గ్రంథమాల స్థాపించి సామాన్య ప్రజలలో పుస్తక పఠనం పట్ల గణనీయమైన కృషిచేసిన వట్టికోట ఆల్వార్ స్వామి స్ఫూర్తితో మరో గ్రంథాలయ ఉద్యమాన్ని రెండు రాష్ట్రాల్లో ముందుకు తీసుకెళు తున్నట్లు, విద్యార్థులు, యువత సెల్ఫోన్ వ్యసనం నుండి బయటపడి పుస్తక పఠనం చేసే విధంగా ప్రయత్నం చేసే భాగంలో ఫిబ్రవరి 1 నుండి హైదరాబాదు నుండి అమరావతి వరకు మరో గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర కవులు, కళాకారులు రచయితలచే చేపడుతున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 2వ తారీఖు మనం వికాస్ వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ గారి అధ్యక్షతన ఎస్వి డిగ్రీ కాలేజీలో బస్సు యాత్రకు స్వాగతం పలుకుతూ సమావేశం ఏర్పాటు అవుతుందని, దానికి కవులు, రచయితలు, ఉపాధ్యాయులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో........ తుంగతుర్తి సాహితీ వేదిక అధ్యక్షులు శ్రీ గుండగాని శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లెపాక రవీందర్ కోశాధికారి శ్రీ తొట్ల సుధాకర్ శ్రీ రింగు కృష్ణ శ్రీ జీ. కమలాకర్ శ్రీ కాంత్ , శ్రీ రమేశ్ గారు, శ్రీ ప్రియ రంజన్ , శ్రీ సైదయ్య గారు, శ్రీ మాచర్ల అనిల్ కుమార్ , శ్రీ మల్లయ్య పలువురు కవులు కళాకారులు మరియు భాషోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సారాయి బెల్లం సరిపడా చేస్తూ పట్టుబడిన వాహనాల వేలం పాట

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ జనవరి 31

మహబూబాబాద్ జిల్లా లో సారాయి, బెల్లం సరఫరా చేస్తూ వివిధ కేసులలో పట్టుబడినటువంటి వాహనాలను వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి అంజన్ రావు మరియు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి బి కిరణ్ ఆదేశాల మేరకు తేది 04.02.2026 బుధవారం నాడు ఉదయం 11:00 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ మహబూబాబాద్ నందు బహిరంగ వేలం పాట డిపిఈవో మహబూబాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడును.

**ఇట్టి వేలంపాటలో పాల్గొనదలచిన వారికి సూచనలు:**

ఇట్టి వేలంపాటలో పాల్గొనదలచిన వారు అట్టి వాహన ధర లో 50% డిపాజిట్ చేయాలి.

ఇట్టి వాహనాల వివరాలు ఎక్సైజ్ స్టేషన్ మహబూబాబాద్ నందు కలవు, ఇట్టి వేలంపాటలో పాల్గొనదలచిన వారు ముందుగా వాహనాలను చూసుకుని వేలం పాటలో పాల్గొనగలరు.

వేలంపాటలో పాల్గొని వేలంలో వాహనం వచ్చిన తర్వాత అట్టి వాహనం తీసుకోని యెడల అతని యొక్క డిపాజిట్ (జప్తు )చేయడం జరుగుతుంది.

ఒకవేళ వేలంపాటలో పాల్గొని వాహనం రాకుంటే వారి డిపాజిట్ వారికి తిరిగి ఇవ్వబడును.

దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ కూడా సమర్పించవలెను.

వేలంపాటకు దరఖాస్తులు 31.01.2026 నుండి 04.02.2026 ఉదయం 9:00 గంటల వరకు మాత్రమే తీసుకోబడతాయి.

వేలం పాటలో వాహనం తీసుకున్నవారు అదే రోజు మొత్తం అమౌంట్ మరియు జీఎస్టీ తో కలిపి చెల్లించాలి.జి చిరంజీవి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మహబూబాబాద్.

# క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేలా ప్రతి క్రీడాకారులను ప్రత్యేకంగా పరిచయం చేసుకున్న ఎమ్మార్వో

**●బయ్యారం తాసిల్దార్ నాగరాజు గంధంపల్లి కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్..**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 31

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయి.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి.బయ్యారం తాసిల్దార్ నాగరాజు గంధంపల్లి కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్.

సమ్మక్క- సారక్క జాతర సందర్భంగా జీకే. పేట యూత్ ఆధ్వర్యంలో గంధంపల్లి-



కొత్తపేట గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న సందర్భంగా సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ మండల ఎమ్మార్వో నాగరాజు ఉప సర్పంచ్ రావి వీరభద్రం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరై క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేలా ప్రతి జట్టుకు చెందిన క్రీడాకారులను ప్రత్యేకంగా పరిచయం చేసుకొని వారితో స్నేహపూర్వకంగా మమేకమయ్యారు. అనంతరం సర్పంచ్ , ఎమ్మార్వో మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల వైపు మరింత ఆసక్తి చూపి, గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభను వెలికితీయాలని సూచించారు. ఈ టోర్నమెంట్?లో పాల్గొంటున్న ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ఆడాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, క్రీడాకారులు, నిర్వాహకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# గోదావరి హారతి నిర్వాహకులకు దిశా





**నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

జన సముద్రం న్యూస్ జనవరి 31 బ్యూరో చీఫ్ టెంపుల్టౌన్ భద్రాచలం.

భద్రాచలం దివ్య క్షేత్రంలో ప్రతిఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతిలో భాగంగా మాఘ పౌర్ణమి (వ్యాస పౌర్ణమి) ఆదివారం ఫిబ్రవరి 1వ తేదీన దివ్య క్షేత్రం భద్రాద్రి గోదావరి స్నాన ఘట్టాల వద్ద నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమాన్ని జయప్రదం గా నిర్వహించడం కోసం జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ నిర్వాహకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో మార్గ పౌర్ణమి ఆదివారం నిర్వహించే గోదావరి హారతి కార్యక్రమాన్ని నిర్వహించే విధానం గురించి నిర్వాహకులకు దిశా నిర్దేశం చేశారు. భక్తుల ప్రశంసలు పొందే విధంగా గోదావరి హారతి నిర్వహించాలని నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

ఈ సమావేశంలో స్థానిక ఎమ్మార్వో, పంచాయతీ సర్పంచ్ పూనెం.కృష్ణ, గ్రామ పంచాయితీ ఈవో శ్రీనివాసరావు, దేవస్థానం వవ రవీందర్, పురోహితులు రామావఝుల రవికుమార్, పవన్ కుమార్ శర్మ, అశోక్ కుమార్ శర్మ, సరస్వతి శిశు మందిర్ ఉపాధ్యాయులు, భద్రాద్రి క్లాత్ ఢ రెడీమేడ్ అసోసియేషన్ సభ్యులు, భద్రాద్రి కా మహారాజ్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల వారు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పీడిత శ్రామిక వర్గాల ఉద్యమ శిఖరం గద్దర్ జయంతి

**●గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ జనవరి 31

మహబూబాబాద్ పట్టణ పరిధిలో అంబేద్కర్ సెంటర్లో సమ సమాజం కోసం తన జీవితాన్ని ధార పోసిన యుద్ధ నౌక గద్దర్ గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ గిరిజన సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక పీడిత శ్రామిక ఉద్యమ శిఖరం గద్దర్ 78 వ జయంతి స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజా



సంఘాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో దోపిడీకి గురి అవుతున్న పీడిత శ్రామిక వర్గాల కోసం తన ఆట పాట గజ్జ గొంగళితో అనేక రాష్ట్రాలు తిరిగి రాజ్యాంగ లోని హక్కుల కోసం చట్టాల అమలు కోసం దోపిడీ లేని సమాజం కోసం వివక్షత లేని సమాజం కోసం అణగారిన వర్గాల పక్షాన వేలాదిమంది యువతను చైతన్య పరిచితన తన ప్రజా పోరాటాన్ని తుది శ్వాస వరకు ప్రజలలో తీసుకువెళ్లిన గొప్ప శ్రామిక విప్లవ స్ఫూర్తి దాత తనకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన వదిలేసి సమ సమాజ స్థాపన కోసం నవ సమాజ నిర్మాణం కోసం తన జీవితం త్యాగం చేసినాడు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ భూధ్య నాయక్,


సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సామా పాపయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, చేపూరి గణేష్, ఇస్లాపురం ఉపసర్పంచ్ ఏనుగుల రాకేష్, లింగంపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో శని త్రయోదశి ప్రత్యేక పూజలు

**నిర్వహించిన ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి**

ఎల్కతుర్తి జనవరి 31 (జనసముద్రం)

ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామంలో ఉన్న శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో శనివారం శనిత్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పంచామృత రుద్రాభిషేకం, అర్చనలు నిర్వహించగా, శ్రీ శనీశ్వర స్వామికి తైలాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు, దూప దీప నైవేద్య సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి నేతృత్వంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి



భావనఋషి, శ్రవణ్ రావ్, రవీందర్, మహిపాల్, విజయ, మమతతో పాటు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంగిస్తే కఠిన చర్యలు

**●వ్యక్తిగత దూషణలు, ఓటర్లను ప్రభావితం చేసిన చట్ట ప్రకారం తీవ్ర నేరం**

**●ప్రజా శాంతికి భంగం కలింగించేలా పోస్ట్ లు పెట్టిన వారిపై, గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు**

**●చొప్పదండి ఎస్సై ఎన్.నరేష్ రెడ్డి**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా మునిసిపాలిటీ ఎన్నికలకు సంబంధించి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంది కావునా పౌరులు అందరూ ఎన్నికల మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని అభ్యర్థన. డబ్బు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం లేదా స్వీకరించడం లేదా ఓటర్లను ప్రభావితం చేయడానికి ఏవైనా ప్రేరేపణలు చేయడం ఎన్నికల చట్టాల ప్రకారం తీవ్రమైన నేరం మరియు వాటికి పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన




చర్యలు తీసుకోబడును.

ప్రజల శాంతిభద్రతలకు, ఎన్నికల నిర్వహణకు భంగం కలిగించే ఏ ప్రయత్నమైన చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించబడును. ఎవరైనా బెల్టుషాపులు నడిపిన, మాదక ద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన, అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము. అభ్యర్థులు గాని, వారి అనుచరులు ఎవరైనా సోషల్ మీడియాలో లేదా వాట్సాప్ వంటి మాధ్యమాలలో వ్యక్తిగత దూషణలు చేసిన లేదా ప్రజా శాంతికి భంగం కలింగించేలా పోస్ట్ లు చేసిన అతనితో పాటు గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకోబడును. ఆభ్యర్థులు ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు తీయటం మరియు ప్రచార వాహనాలు, స్పీకర్లు వినియోగించటం ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కిందకి వస్తుంది కావునా ముందస్తు అనుమతి తప్పనిసరి. అని ఎన్.నరేష్ రెడ్డి, ఎస్సై చొప్పదండి తెలిపారు.

# ఉత్తమ ఎంఇవోఅవార్డు గ్రహిత కు క్లాస్మెంట్ లసన్మానం

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 31

ఎల్లారెడ్డి పేట మండల విద్యాదికారిగా భాధ్యతలు నిర్వర్తిస్తూ ఉత్తమ ఎంఇవో అవార్డు ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న క్లాస్ మెంట్ గాలిపెల్లి కృష్ణ హారి ని శనివారం తమక్లాస్ మెంట్లుశాలువాలు కప్పి ఘనంగాసన్మానించారు1982 – 83 విద్యా సంవత్సరానికి



చెందిన పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ తోటి క్లాస్మెంటు కృష్ణ హారి ఉత్తమ ఎంఈఓ గా అవార్డు ను అందుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు ఉద్యోగ రీత్యా సమర్థవంతంగా పనిచేస్తూ మరిన్ని అవార్డులు పొందాలని వారు కోరారు ఈసన్మానం కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డిఎల్లారెడ్డిపేట ఉపసర్పంచ్బందారపు బాల్రెడ్డి సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్రెడ్డి రావుల లింగారెడ్డి శ్రీగాద అశోక్ బచ్చు ఆంజనేయులు,గుప్తా రాపల్లి దేవంతం ముదులాకర్ అమర్నాథ్ చల్ల నరసింహారెడ్డి లు పాల్గొని కృష్ణహారి ని ఘనంగా సన్మానించి అభినందించారు

# అమ్మకు అక్షరమాల ద్వారా వయోజన విద్యాభివృద్ధి,

**●మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 31, 2026:

ప్రభుత్వం చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా వయోజన విద్య అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ అన్నారు. జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో మంచిర్యాల జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, గ్రామపంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి రామ్ రెడ్డి లతో కలిసి ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మాట్లాడుతూ అక్షరాలు దిద్ది చదువు నేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదని, 15 నుండి 60 సంవత్సరాల లోపు వారందరూ చదువుకోవాలని, అప్పుడే సమాజంలో గౌరవ స్థానం లభిస్తుందని అన్నారు. ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలకు నిరక్షరాస్యులు ప్రతి ఒక్కరు రావడమే కాకుండా చదువు నేర్చుకుని 100 రోజుల్లో అక్షరాస్యులుగా తయారు కావాలని, అక్షర వికాసం పుస్తకంలోని 16 చాప్టర్ లను 100 రోజులలో పూర్తి చేయాలని తెలిపారు. వయోజన విద్య నేర్చుకుంటున్న మహిళా సంఘ సభ్యులు అక్షరాస్యతతో కీలక జీవన నైపుణ్యాలు నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర కేంద్రం వాలంటీర్లు శిరీష, దాసరి శ్యామల, జె డి ఎం రామచందర్, ఎ పి ఎం వెంకటేష్, సి సి లు మోహన్, కృపవర్ణ, రాజమణి, వి ఓ ఎ లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,

**● తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 31, 2026:

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు–కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ. లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు ముందు గా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకుగాను గ్రామ పాలన అధికారులు,



ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. 40 సంవత్సరాల లోపల ఉన్న మహిళల మ్యాపింగ్ ను వారి తల్లిదండ్రుల వివరాల ఆధారంగా చేయాలని, బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా



ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని, బ్లర్డ్ ఫోటోస్, డబుల్ ఎంట్రీలపై దృష్టి సాధించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలించడం జరుగుతుందని, బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గద్దర్ జయంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ జనవరి 31

మహబూబాబాద్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నీరుడు సామేలు జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ప్రజా యుద్ధ నౌక బడుగు బలహీన వర్గాల గొంతుక 1976,77, సంవత్సరాలలో స్థాపింపబడిన ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం 1033/77, రిజిస్ట్రేషన్ సంఘం వ్యవస్థాపకులలో ఒకరైన గుమ్మడి విట్టల్ రావు,,, గద్దర్ అన్న,, 77వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దె పాక, ఎల్లయ్య పాల్గొని మాట్లాడుతూ,అందరికీ సుపరిచితమైన గుమ్మడి విట్టల్ రావు,, గద్దర్ ,, పేరుతో పిలువబడ్డ ,గద్దర్ అన్న ఈ దేశంలో గొప్ప కళాకారుడు విప్లవకారుడు గుండెల్లో గుండెల్లో బుల్లెట్టు తోటి 18 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం బడుగు బలహీన వర్గాల గొంతుకై ప్రజా చైతన్యం కోసం సంస్కృతిక రాజకీయ విప్లవ కవి రచయిత గాయకునిగా ప్రత్యేక అధ్యయనాన్ని సొంతం చేసుకుని 1949 జనవరి 31న అప్పటి మెదక్ జిల్లా తూప్రాన్ గ్రామంలో ఒక



పేద దళిత కుటుంబంలో జన్మించి గద్దర్, తన జీవితాన్ని ప్రజల పాటగా పోరాటస్వరంగా మలిచారు 2023 ఆగస్టు 6 న ఆయన మరణించినప్పటికీ పీడిత ప్రజల గొంతుకై పోరాట స్వరమే ఆయన వారసత్వం ఎప్పటికీ జీవించే ఉంటుందని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కాలుకు గజ్జ కట్టి పట్టణాలు పల్లెలు రాష్ట్ర మొత్తం తిరిగి తన బలంతో పాటలతో జనాన్ని చైతన్యపరిచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ సూత్రాలు అనుసరించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని ఆకాంక్షించి సాధించేంతవరకు అవిశ్రాంతంగా పోరాడిన గొప్ప కళాకారుడు గద్దర్ అన్నవారికి జవహర్లార్పించాలి అన్నారు అలాగే తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం,రాష్ట్ర సహాయ కార్యదర్శి తప్పట్ల వీరన్న మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆనాడు స్వతంత్రానికి పూర్వం పంజాబ్ రాష్ట్రంలో ఏర్పడ్డ చారిత్రక గదర్ పార్టీ పట్ల గౌరవంతో తన పేరును గద్దర్ గా మార్చుకున్న గుమ్మడి విటల్ రావు, ఇంజనీరింగ్ చదివి ఉద్యోగం చేస్తూనే అంబేద్కర్ యువజన సంఘం కోసం సంఘం వ్యవస్థాపకులైన జేబీ రాజు తో కలిసి హైదరాబాదులో రాష్ట్ర మొత్తంలో ప్రచారం చేసిన గొప్ప దళిత రత్నం తను నేతృత్వంలో జానపద కళ ను రాజకీయ చైతన్యం కి ఆయుధంగా మార్చుకొని తన నేతృత్వంలో జననాట్యమండలి చేస్తున్నారని ద్వారా వర్గ పోరాట అవసరమని భావించి ప్రజా చైతన్యానికి తన కలను జోడించి ఎంతో చైతన్యపరిచారని అన్నారు. గద్దర్ అన్నకు భార్య విమలక్క కొడుకు సూర్యం బిడ్డ వెన్నెల ఉన్నారు ఆ చైతన్యగలన్నీ ఎప్పటికీ ఈ జనం మర్చిపోరని వారు కొనియాడా ఈ కార్యక్రమంలో దుడ్డెల రామ్మూర్తి గారు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బెజ్జ ఐలేష్ మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఐతం వెంకటేశ్వర్లు జిల్లా కోశాధికారి అంబేద్కర్ యువజన సంఘం బెజ్జం ప్రేమ్ కుమార్ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి పెల్లి వెంకన్న భానోత్ భీంజి హుస్సేన్ నా కన్నా కొత్త పెల్లి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొని గద్దర్ అన్నకు నివాళు లర్పించారు.

## బాలల సదనములను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 31

మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి శాలిని షాకేల్లి శనివారం జిల్లా పరిధిలోగల ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలల సదనములను సందర్శించారు. బాలల సదనము( బాలికల) ఉన్నటువంటి 28 మంది బాలికల మరియు బాలుర సదనము లో ఉన్నటువంటి 30 మంది బాలుర సౌకర్యాలను తనిఖీ చేసి వారి బాగోగులను సంబంధిత సూపరింటెండెంట్ లను అడిగి తెలుసుకున్నారు.వంట గదులు మరియు టాయిలెట్లు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు.అనంతరం సబ్ జైల్ ను సందర్శించారు. సందర్శనలో



భాగంగా న్యాయవాదులు లేనివారు ఉచిత న్యాయ సహాయం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరఫున ప్రతివారం కారాగార సందర్శనకు వస్తున్నటువంటి అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజ్ కృష్ణను సంప్రదించవచ్చు అన్నారు.జైల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## క్యాట్ లెవెల్--2 పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థుల ఘన విజయం

జనసముద్రం న్యూస్ జనవరి 31 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్

హుజూర్ నగర్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు క్యాట్ లెవెల్--2 పోటీ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబర్చి ఘన విజయం సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు తెలిపారు. ఈ పరీక్షల్లో మొత్తం 46 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని పేర్కొన్నారు.

మ్యాట్ (మ్యాథ్స్ ఆప్టిట్యూడ్ టెస్ట్) విభాగంలో శ్రీవల్లి, చరిత, జగదీష్, గీర్వాణి అనే నలుగురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రూ.1000 నగదు బహుమతి, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్ పొందారని తెలిపారు.

అదేవిధంగా చాట్ (కెమిస్ట్రీ ఆప్టిట్యూడ్ టెస్ట్) విభాగంలో నామ జోష్, శ్రీనిధి, సౌమ్యశ్రీ, ధీరజ్ సాయి, శాన్విక, చేతన్ శ్రీవత్సవ అనే ఆరుగురు విద్యార్థులు రూ.1000 నగదు



బహుమతి, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్ సాధించారని వెల్లడించారు. మరో 36 మంది విద్యార్థులు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు పొందారని చెప్పారు.

ఈ సందర్భంగా పోటీ పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులను డీన్ ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు ప్రియాంక, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణారెడ్డి, గురవయ్య, హనుమ, మాలకొండయ్య, బత్తిని శ్రీనివాస్, గోవర్ధన్ గురువారం అభినందించారు.

కఠినమైన పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయుల సమిష్టి ప్రయత్నమే కారణమని ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ప్రతిభ చాటేలా విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# పదవి విరమణ చేసిన అగ్రహారం ఈవో

జనసముద్రంన్యూస్ జనవరి 31 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య

వేములవాడ మండలం అగ్రహారం ఆంజనేయ స్వామి జూనాగారపు శ్రీనివాస్ పదవీ విరమణ ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సన్మాన కార్యక్రమం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ పాల్గొన్నారు జూ శ్రీనివాస్ గత 36 సంవత్సరాల నుంచి దేవాదాయ శాఖలో అంచలంచెలుగా పనిచేస్తూ జూ రిటైర్మెంట్ అయినారు ప్రతి ఉద్యోగి ఉద్యోగ కాలంలో చేసిన మంచి పనులు అతని పేరు ప్రతిష్టలు నిలబెడతాయి అని అన్నారు నాగారం శ్రీనివాస్ ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధి పరచడంలో విశేష కృషి చేశారు రిటైర్మెంట్ తర్వాత కూడా సేవలో అవసరమైనచో సూచనలు సలహాలు మిగతా



సిబ్బందికి అందించాలని కోరారు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానాన్ని టెంపుల్ సిటీ గా అభివృద్ధి చేసుకుంటున్నాము ఆ కార్యక్రమం నా ఆధ్వర్యంలో జరగడం నా పూర్వజన్మ సుకృతమని నేను భావిస్తున్నాను జుశ్రీశ్రీనివాస్ జీవితం శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజనేయస్వామిని కోరుతున్నాను అన్నారు తదనంతరం శ్రీనివాస్ ని మిత్రులు బంధువులు ఉద్యోగులు అందరూ ఘనంగా సన్మానించారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరము ప్రతిష్టాపన చర్చ సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ధ్వజమెత్తిన సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనసేన పార్టీ ఇంచార్జ్ :కోర్ర చందు నాయక్




జన సముద్రం న్యూస్ జనవరి 31.దేవరకొండ నల్గొండ జిల్లా

ప్రెస్ క్లబ్ సోమాజిగూడ హైదరాబాద్ లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరము మద్దిమడుగు ప్రాంతంలో ప్రతిష్ట చేయకూడదు హైదరాబాద్లో సేవాలాల్ మహారాజ్ మందిరము ఏర్పాటు చెయ్యాలని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్టిల గిరిజన లంబాడి ఆల్ సంఘాల నాయకుల లంబాడ రాజకీయ నాయకులు ప్రొఫెసర్లు అండ్ మేధావులు పాల్గొన్నారు అనంతరం సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర చందు నాయక్ మాట్లాడుతూసేవాలాల్ మహారాజ్ మందిరము మద్దిమడుగు నల్లమల అడవి ప్రాంతంలో మందిరము ఏర్పాటు చేసి యావత్ లంబాడి జాతికి అవమానిస్తున్నారని అన్నారు వెంటనే ఈ విషయం చొరవ తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం మార్చుకోవాల్సిందిగా హెచ్చరించారు లేనియెడల అన్ని బంజారా సంఘాలు ఏకమై అడ్డుకుంటామని వినకపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కి వ్యతిరేకంగా మా లంబాడా బిడ్డలు పని చేస్తారని అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం లంబాడా జాతికి వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం నడుస్తుందని తెలియజేస్తూ సేవాలాల్ జయంతి సెలవు దినం ప్రకటించడంలో శూన్యం గిరిజన లంబాడి ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వడంలో శూన్యం మీరిచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకుండా మాటలతోటే పబ్బం గడుపుతున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై కోర్ర చందు నాయక్ ధ్వజం ఎత్తారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కోర్ర మోతిలాల్ నాయక్.. సేవాలాల్ బంజారా సంఘం మహిళా అధ్యక్షురాలు సక్రి బాయి, సరిత బాయి. సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు అభిరామ్ నాయక్. మాజీ మంత్రివర్యులు ఏఐబిఎస్ఎస్ మాజీ జాతీయ అధ్యక్షులు అమర్ సింగ్ తిలావత్, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ నంగార బేరి లంబాడి హక్కుల పోరాట సమితి గణేష్ నాయక్, ఓయూ జేఏసీ సంపత్ నాయక్, ఓయు జెఎసి రవి నాయక్, సేవాలాల్ సేన రాంబాబు నాయక్, సేవాలాల్ సేన హుస్సేన్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం వెంకట్ బంజారా, అదిలాబాద్ భరత్ చౌహాన్, గిరిజన సంఘాల జేఏసీ అశోక్, లంబాడి హక్కుల పోరాట సమితి పుట్టంగండి శ్రీనివాస్ నాయక్, బంజారా విద్యార్థి సేన బాలు నాయక్, గిరిజన సంఘం శ్రీరామ్ నాయక్ ధర్మానాయక్ , లంబాడీల ఐక్యవేదిక బాలు నాయక్, గిరిజన శక్తి నరేష్ నాయక్, ఓయూ జేఏసీ నెహ్రూ నాయక్, వివిధ సంఘ నాయకులు మరియు జాతి పెద్దలు పాల్గొనడం జరిగింది.

# 'ఆపరేషన్ స్మైల్'తో 5,582 మంది చిన్నారులకు విముక్తి: అదనపు డిజిపి చారుసిన్హా



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, తప్పిపోయిన చిన్నారుల గుర్తింపు లక్ష్యంగా నెల రోజుల పాటు చేపట్టిన 'ఆపరేషన్ స్మైల్- ౹××' కార్యక్రమం ద్వారా మొత్తం 5,582 మంది చిన్నారులకు విముక్తి కల్పించినట్లు రాష్ట్ర మహిళా భద్రతా విభాగం అదనపు డిజిపి చారుసిన్హా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో జనవరి 1 నుంచి 31 వరకు కొనసాగిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో రాష్ట్రవ్యాప్తంగా 121 సబ్ డివిజనల్ పోలీసు బృందాలు పాల్గొన్నాయని, ఇందులో మొత్తం 605 మంది పోలీసు సిబ్బంది పనిచేశారని ఆమె వివరించారు. ఈ ఆపరేషన్‌లో మహిళా శిశు సంక్షేమ, కార్మిక, ఆరోగ్య శాఖలతో పాటు చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో వ్యవహరించినట్లు పేర్కొన్నారు. అంతకుముందు డిసెంబరు 29న నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమన్వయ సమావేశంలో జువైనల్ జస్టిస్ యాక్ట్, బాల కార్మిక నిరోధక చట్టాలపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి, అనంతరం రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు, టీ స్టాళ్ల వంటి ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టామన్నారు.

ఈ ఆపరేషన్ ద్వారా రక్షించిన వారిలో 5,108 మంది బాలురు, 474 మంది బాలికలు ఉన్నారని, వీరిలో 2,292 మంది బిహార్, ఉత్తర్ ప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ సహా సుమారు 15 రాష్ట్రాలకు చెందిన వారని చారుసిన్హా వెల్లడించారు. పొరుగు దేశమైన నేపాల్‌కు చెందిన 43 మంది చిన్నారులను కూడా రక్షించినట్లు తెలిపారు. రక్షించబడిన వారిలో 4,567 మంది బాల కార్మికులుగా, 486 మంది వీధి బాలలుగా, 38 మంది భిక్షాటన చేస్తూ, మరో 491 మంది ఇతర పనుల్లో మగ్గుతూ గుర్తించబడ్డారని పేర్కొన్నారు. చిన్నారులతో పనులు చేయిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించామని, ఈ క్రమంలో 1,480 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసి 1,483 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆమె వివరించారు. అలాగే కార్మిక శాఖ ద్వారా 1,363 తనిఖీ నివేదికలు జారీ చేసి, కనీస వేతనాల చట్టం కింద నిందితులకు రూ. 41.78 లక్షల జరిమానా విధించామన్నారు. రక్షించిన వారిలో 4,978 మంది చిన్నారులను వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చామని, ఆశ్రయం లేని 604 మందిని రక్షణ గృహాలకు తరలించడంతో పాటు వలస కార్మికుల పిల్లల కోసం 29 అర్బన్ బ్రిడ్జ్ స్కూళ్లలో 2,375 మందిని చేర్పించామని అదనపు డిజిపి వివరించారు. రాష్ట్రంలో బాలల అక్రమ రవాణా, వెట్టిచాకిరీని నిర్మూలించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అంకితభావంతో శ్రమిస్తుందని ఈ సందర్భంగా అడిషనల్ డిజిపి చారుసిన్హా పునరుద్ఘాటించారు.

# సైబరాబాద్ లో పోలీస్ అధికారుల పదవీ విరమణ



గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ ఆడిటోరియంలో ఈరోజు 31.01.2026న జరిగిన పదవీ విరమణ చేసిన నలుగురు పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. అనంతరం పదవీ విరమణ చేసిన సిబ్బందికి పెన్షన్ పత్రాలను అందజేశారు. ఈరోజు పదవీ విరమణ చేసిన వారిలో.. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ విట్టల్ జాదవ్, కెపిహెచ్‌బీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సయ్యద్ నజీర్ మియా, చందానగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్. కిష్టయ్య, మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మహమ్మద్ అయూబ్ ఖాన్ లు ఉన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆత్మీయ వేడుకలా మార్చారు. రిటైర్ అయిన సిబ్బంది డిపార్ట్మెంట్ తో తమ అమూల్యమైన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ.. పదవీ విరమణ చేస్తున్న అధికారులు ఇకపై తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సంతోషంగా గడపాలని సూచించారు. విధి నిర్వహణలో వారికి వెన్నుదన్నుగా నిలిచిన పోలీసు కుటుంబసభ్యుల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి, ఎంతో మందికి న్యాయం చేశామన్న సంతృప్తితో పదవీ విరమణ పొందుతున్న అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విరమణ తర్వాత కూడా సమాజ సేవలో భాగస్వాములు కావాలని, అలాగే పోలీస్ శాఖకు ఎప్పుడు అవసరమైతే తమ విలువైన అనుభవాలను పంచుకోవాలని సీపీ కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, ఏఓ అడ్మిన్ జ్యోతి మణి, ఏఏఓ అకౌంట్స్ శ్రీనివాసరావు , ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, సైబరాబాద్ పోలీస్ సహకార సంఘం ఇన్ చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు, మహిళల భద్రతే ధ్యేయం



మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ వారం 24.01.2026 నుండి 30.01.2026 వరకు పలు విస్తృత చర్యలు చేపట్టమని డీసీపీ సృజన కరణం తెలిపారు.ఆపరేషన్ స్మైల్ - ౹×× లో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 110 జెజె చట్టం కేసులు నమోదు చేసి 352 మంది పిల్లలను, అంటే 340 మంది బాలురను మరియు 12 మంది బాలికలను విజయవంతంగా రక్షించగలిగారు . సైబరాబాద్ షీ టీం బృందాలు ఈ వారంలో మొత్తం 138 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 42 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 47 పెట్టి కేసులు నమోదు కాగా, మిగిలిన వారికి కౌన్సెలింగ్ చేశారు. అదేవిధంగా, మహిళల నుండి అందిన 27 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించాయన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలను పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు / సీడిఈడబ్ల్యూ కేంద్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా 22 కుటుంబాలను తిరిగి కలిపి, వారి కుటుంబాల్లో వెలుగులను నింపారు.సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం బృందాలు మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మహిళలను వేధించడం, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, మహిళలను నిరంతరం వెంబడించడం, భిక్షాటన, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. మొత్తం 5821 మంది ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.

అలాగే మహిళల హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100, సైబర్ ఫ్త్రవశ్రీజూశ్రీఱఅవ కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించామన్నారు.

# ఎన్నికల కమిషనర్ ను కలిసి విజ్ఞప్తి

- **పత్రాన్నిసమర్పించినతెలంగాణ.ఆర్టీఐ మానవ హక్కుల కార్యకర్తల సంఘం సభ్యులు.**
- **ఆర్టీఐ మానవహక్కుల కార్యకర్తల సంఘం తెలంగాణ రాష్టం అధ్యక్షురాలు దారా మౌనిక**




మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని,తెలంగాణ ఆర్టీఐ మానవ హక్కుల కార్యకర్తల సంఘం సభ్యులు అందరూ కలసిఎన్నికల కమిషనర్ ని శనివారం కలిసి ఒక అధికారిక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించడం జరిగింది.ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు మద్యం నిల్వదారులు నిర్ణయించిన పరిమితికి మించి మద్యం విక్రయాలుచేయరాదని,అదేవిధంగా ఎన్నికల రోజున సినిమా హాళ్లు, షాపింగ్ మాల్స్, బార్లు తదితర వినోద కేంద్రాలను పూర్తిగా మూసివేయాలని మా సంఘం తరపున ఎన్నికల కమిషన్‌ను కోరడం జరిగింది.ఈ విధంగా చర్యలు తీసుకోవడం వల్ల ఓటర్ల దృష్టి మళ్లకుండా ఉండి,ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంటుందని మా సంఘం తరపున ఎన్నికల కమిషన్‌కు అభిప్రాయాన్నివ్యక్తం చేయడంజరిగింది. ఈకార్యక్రమంలో ఆర్టీఐ మానవహక్కులకార్యకర్తల సంఘంతెలంగాణ రాష్ట్రంఅధ్యక్షురాలు దారా మౌనిక,వైస్ ప్రెసిడెంట్ విస్లావత్ చందర్ ,కంచరాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నర్సింహ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర అవేర్నెస్ ప్రోగ్రాం ఇన్చార్జి సాయి ప్రసాద్ ,ట్రెజరర్ సాయి వెంకట్ ,మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.తెలంగాణ ఆర్టీఐ మానవ హక్కుల కార్యకర్తల సంఘం తెలంగాణ రాష్టం పాల్గొన్నారు.

## వాల్వు మరమ్మత్తుతో ఆగిన సరఫరా.. వెంటనే పునరుద్ధరించిన అధికారులు.




కుకట్‌పల్లి పరిధిలో ప్రధాన తాగునీటి పైప్‌లైన్ మెట్రో పిల్లర్ నెం. 828 వద్ద వాల్వ్ షట్టర్ అకస్మాత్తుగా విరిగిపోవడంతో రోడ్డుపై నీరు ఉప్పొంగి ప్రవహించి, వాహనాల రాకపోకల్లో ఆటంకం ఏర్పడింది.ట్రాఫిక్ పోలీసుల నుండి సమాచారం అందగానే, జలమండలి స్థానిక సీజీఎం, జీఎం, డీజీఎంలతో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరి పరిస్థితి సమీక్షించారు.జలమండలి ట్రాన్స్‌మిషన్ విభాగం, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేస్తూ తక్షణమే నీటి సరఫరాను నిలిపివేసి, మరమ్మతులు చేపట్టారు. అనంతరం నీటి సరఫరాను సాధారణ స్థితికి పునరుద్ధరించారు.ఈ ఘటన కారణంగా ఓఎం డివిజన్--9 పరిధిలోని కుకట్‌పల్లి, బాలాజీ నగర్ మరియు భాగ్యానగర్ ప్రాంతాల్లో ఉన్న సుమారు 3000 కనెక్షన్లకు తాత్కాలికంగా నీటి సరఫరా ఆలస్యం జరిగింది. ప్రస్తుతం నీటి సరఫరా పూర్తిగా సాధారణ స్థితికి చేరింది.

## ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు



హైదరాబాదులో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. నాంపల్లి లో అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ ని శనివారం నాడు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు లేకుండా ఇటువంటి ఆధునిక మల్టీ పార్కింగ్ కాంప్లెక్సు మరిన్ని హైదరాబాదులో రావాల్సిన అవసరం ఉందని అన్నారు. జర్మనీ టెక్నాలజీ తో ఏర్పాటుచేసిన ఈ 15 అంతస్తుల పార్కింగ్ కాంప్లెక్స్ నగర ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర పబ్లిక్ ఎంటర్ప్రైజెస్, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి శ్రీ మహమ్మద్ అజరుద్దీన్ మాట్లాడుతూ ఇటువంటి ఆధునిక పార్కింగ్ కాంప్లెక్స్ ల వల్ల హైదరాబాదులో పార్కింగ్ సమస్యకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ఫీజు తో ఇటువంటి పార్కింగ్ కాంప్లెక్స్ రావడం అవసరమని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో +ఎవీజ మేయర్ విజయలక్ష్మి ఆర్. గద్వాల్, +ఎవీజ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి,
రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (అర్బన్ ట్రాన్స్‌పోర్ట్) ఎన్వీఎస్ రెడ్డి,
జంబాగ్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్, హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంప్లెక్స్‌లోని థియేటర్ స్క్రీన్లు మరియు ఇతర సౌకర్యాలను వారు సందర్శించారు.
ౢ్రా ప్రాజెక్ట్ డెవలపర్లు డాక్టర్ కె. హరికిషన్ రెడ్డి, భావన రెడ్డి స్వాగతం పలికారు.

## గుర్తుతెలియని మహిళమృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లోని ఒకటో నెంబర్ ప్లాట్ఫామ్ రెతిఫైల్ బస్టాండ్కి వెళ్లే మార్గం సమీపంలో గల లిఫ్టు వద్ద దాదాపు 40-45 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని మహిళ గుర్తుతెలియని అనారోగ్య కారణాలతో సహజ మరణం చెందింది మృతురాలి వద్ద ఎటువంటి గుర్తింపు పత్రాలు లేవు మృతురాలు గత కొంతకాలంగా రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో బిక్షాటన చేస్తూ తిరుగుతుంటుంది మృతురాలు వివరాలు తెలిసినవారు సికింద్రాబాద్ రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ గారి ఫోన్ నెంబర్ 8712658581, లేదా దర్యాప్తు అధికారి ఫోన్ నెంబర్ 9666280808 కి గాని సమాచారం అందించవలసిందిగా





# మరోమారు జంటగా శివాజీ, లయ

నేరుగా ఓటీటీలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'.



టాలీవుడ్ సీనియర్ నటీనటులు శివాజీ, లయ చాలా కాలం తర్వాత జంటగా నటించిన క్రైమ్ కామెడీ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లకు రాకుండా నేరుగా డిజిటల్ వేదికగా విడుదలవుతోంది. అయితే ఈ సినిమా హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్ దక్కించుకోగా.. తాజాగా స్ట్రీమింగ్ వివరాలను వెల్లడించింది. ఈ సినిమాను ఫిబ్రవరి 12 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది.ఒకప్పుడు వెండితెరపై సూపర్ హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న శివాజీ, లయ కాంబినేషన్ అనగానే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'స్వయంవరం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' వంటి చిత్రాల్లో వీరి కెమిస్ట్రీకి మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడు మళ్ళీ ఒక వెరైటీ టైటిల్‌తో, క్రైమ్ ఎలిమెంట్స్ కలిసిన కామెడీ ఎంటర్‌టైనర్‌తో వీరు రాబోతుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచాయి.

# నా రాజకీయ ప్రవేశం ప్రభావం పడుతుందనుకున్నా

విజయ్ హీరోగా నటించిన 'జన నాయగన్' చిత్రం వివాదాల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే దర్శక నిర్మాతలు దీనిపై స్పందించగా.. తాజాగా విజయ్ ఈ విషయంపై మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'జన నాయగన్'కు ఇలా జరగడం చాలా బాధగా ఉందన్నారు. నా నిర్మాతల గురించి నాకు బాధగా ఉంది. నేను రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాకు ఇలా చేస్తున్నారు. నా కారణంగా నిర్మాతలు ఇబ్బంది పడుతున్నారు. రాజకీయరంగంలోకి రాకముందే వీటన్నిటికీ సిద్ధమయ్యాను. నా సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించాను' అని తెలిపారు. ఈ సినిమా నిర్మాత వెంకట్ కె.నారాయణ కూడా దీని విడుదల ఆలస్యం కావడంపై ఇటీవల బాధపడ్డారు. దశాబ్దాల పాటు అభిమానులను అలరించిన విజయ్‌కు సినిమాల నుంచి మంచి వీడ్కోలు దక్కాలని ఆయన ఆకాంక్షించినట్లు చెప్పారు. కానీ, పరిస్థితి తమ చేయి దాటిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సెన్సార్ సమస్య వల్ల ఈనెల 9న విడుదల కావాల్సిన 'జన నాయగన్' వాయిదా పడింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలిక స్టే విధించగా.. నిర్మాణసంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సినిమా విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్



బెంచ్‌నే ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. ఈనెల 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. మరోసారి దీనిపై విచారణ జరపాలని ఆదేశించింది.

# క్లాసూ... మాసూ

ఒకవైపు 'పెద్ది' సినిమా చిత్రీకరణలో పాల్గొంటూనే...




మరోవైపు కొత్త సినిమా కథకు సంబంధించిన పనులపై దృష్టి పెడుతున్నారు రామ్‌చరణ్. 'పెద్ది' తర్వాత ఆయన సుకుమార్ దర్శకత్వంలో సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఆ సినిమా కోసం సుకుమార్ ఎప్పట్నుంచో కథని సిద్ధం చేస్తున్నారు. ఆయన తరహా ఓ క్లాస్ కథతోపాటు... అందుకు పూర్తి భిన్నంగా ఒక మాస్ కథనీ సిద్ధం చేసినట్టు సమాచారం. 'రంగస్థలం'లో రామ్‌చరణ్‌ని మాస్ పాత్రలోనే చూపించారు సుకుమార్. మరోసారి అలాంటి విభిన్నమైన పాత్రలోనే రామ్‌చరణ్‌ని చూపించాలని సుకుమార్ భావిస్తున్నట్టు సమాచారం. రామ్‌చరణ్ కూడా మాస్ కథకే పచ్చజెండా ఊపారని సమాచారం. అందులో లుక్ కూడా గత సినిమాలకు భిన్నంగా ఉంటుందని తెలుస్తోంది. ఈ ఏడాది వేసవిలోనే ఈ సినిమా చిత్రీకరణని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. 'పుష్ప' చిత్రాల తర్వాత సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో 'పెద్ది' చిత్రీకరణ సాగుతోంది. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన ఓ సెట్‌లో పాటని చిత్రీకరిస్తున్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న అనిల్ రావిపూడి

## తదుపరి చిత్రం వివరాలు త్వరలోనే వెల్లడిస్తా

టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం భారీ విజయం పట్ల కృతజ్ఞతగా స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడానికి ఆయన తిరుమల వచ్చారు.శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన అనిల్ రావిపూడి తన తదుపరి ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన నెక్స్ట్ మూవీపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, మరో 10 నుంచి 15 రోజుల్లో అధికారికంగా అప్‌డేట్ ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఫిల్మ్ నగర్ సమాచారం ప్రకారం, అనిల్ తన తదుపరి చిత్రాన్ని విక్టరీ వెంకటేష్‌తో చేసే అవకాశం ఉంది. ఇది ఒక భారీ మల్టీస్టారర్ అని, ఇందులో తమిళ స్టార్ కార్తీ లేదా మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నటించే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటివరకు ఎక్కువగా ఎంటర్‌టైన్మెంట్ చిత్రాలే అందించిన అనిల్, ఈసారి పూర్తిగా కొత్త జానర్‌లో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ వేగంగా జరుగుతోంది.



# అమ్మానాన్నల విడాకులు పాఠం నేర్పాయి


## నటి శృతిహాసన్ భావోద్వేగం

కమల్ హాసన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్, ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వెండితెరపై ఆమె గ్లామర్ వెనుక ఎంతో కష్టం.. భావోద్వేగమైన గతం ఉందని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక విడిపోవడం తన జీవితాన్ని ఎలా మార్చేసిందో శృతి వివరించారు. తల్లిదండ్రుల విడాకుల తర్వాత తన జీవితం ఒక్కసారిగా తలకిందులైందని శృతి చెప్పారు. 'చెన్నైలో మెర్సిడెస్ బెంజ్ కార్లలో తిరిగిన నేను, అమ్మతో కలిసి ముంబై వచ్చాక లోకల్ ట్రైన్లలో ప్రయాణించాల్సి వచ్చింది. లగ్జరీ జీవితాన్ని, అలాగే కష్టాలను కూడా చూశాను' అని ఆమె తెలిపారు. అయితే, ఈ విడాకులు తనకు ఒక గొప్ప జీవిత పాఠాన్ని నేర్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒక స్త్రీ ఆర్థికంగా, మానసికంగా స్వతంత్రంగా ఉండటం ఎంత ముఖ్యమో తనకు అప్పుడే అర్థమైందని చెప్పుకొచ్చింది.. 'ఇద్దరు వ్యక్తులు కలిసి సంతోషంగా ఉండలేనప్పుడు, బలవంతంగా ఒకే ఇంట్లో ఉండి నరకం అనుభవించడం కంటే.. విడిపోయి విడిగా సంతోషంగా ఉండటమే మంచిది. అందుకే వారు విడిపోయినందుకు నేను ఒక రకంగా సంతోషించాను' అని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. మొదట్లో 'ఐరన్ లెగ్' అని విమర్శలు ఎదుర్కొన్నా, తన కష్టంతో నేడు దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణుల్లో ఒకరిగా నిలవడం విశేషం. ప్రజంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.

# పల్లెటూరి అమ్మాయిగా ఫిరయా అబ్దుల్లా

## భగవంతుడి మూవీలో డిఫరెంట్ రోల్


'జాతిరత్నాలు'తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఫరియా అబ్దుల్లా పేరు చెబితే ఇప్పటికీ చాలామందికి చిట్టి పాత్రే గుర్తొస్తుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఊహించినంత వేగంగా ముందుకెళ్లకపోయినా, ఫరియా మాత్రం తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. మధ్యలో కొన్ని సినిమాలు చేసినా అవి పెద్దగా వర్కౌట్ కాలేదు. అయితే వెండితెరపై బ్రేక్ లేకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె యాక్టివిటీ ఎప్పుడూ తగ్గలేదు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో ఫ్యాన్స్‌కు దగ్గరగానే ఉంటూ తన పాపులారిటీని కంటిన్యూ చేస్తోంది.



ఇప్పటికే తిరువీర్ హీరోగా నటిస్తున్న 'భగవంతుడు' సినిమా టీజర్ విడుదల కావడంతో ఫరియా మళ్లీ చర్చలోకి వచ్చింది. ఈ టీజర్‌లో ఆమె లుక్, పాత్ర డిజైన్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఒకవైపు సంప్రదాయ పల్లెటూరి అమ్మాయిలా లంగా ఓణీలో కనిపిస్తూనే, మరోవైపు కథ డిమాండ్ మేరకు బోల్డ్ షేడ్స్ ఉన్న సీన్స్‌లోనూ ఆమె కనిపించడం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్, లిప్‌లాక్ షాట్, చివర్లో రౌడీలకు ఎదురెళ్లే ధీటైన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే, ఫరియాను ఇప్పటివరకు చూసిన ఇమేజ్‌కు పూర్తిగా భిన్నంగా చూపించారని చెప్పొచ్చు.కంటెంట్ బలంగా ఉంటే గ్లామర్ రోల్స్ చేయడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫరియా ఇప్పటికే పలుమార్లు చెప్పింది. అదే మాటకు తగ్గట్టుగానే రూరల్ డ్రామాలో ఆమె పాత్రను డిజైన్ చేసినట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. గ్లామర్‌ను మాత్రమే కాకుండా, ఎమోషన్, ఆగ్రహం, అమాయకత్వం అన్నీ కలిపిన పాత్రగా ఇది కనిపిస్తోంది. ఈ సినిమాలో ఆమెకు నటన పరంగా కూడా మంచి స్కోప్ ఉన్నట్టు టీజర్ స్పష్టంగా చెబుతోంది. ఒకవైపు ప్లలెటూరి అమ్మాయి అమాయకత్వం, మరోవైపు ధైర్యంగా నిలబడే మహిళగా ఆమె చూపించబోయే షేడ్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి.జిజి విహారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో ఫరియా మళ్లీ ఫామ్‌లోకి వస్తుందా లేదా అన్నది చూడాలి.

# చిత్రపరిశ్రమలో సెక్స్ వేధింపులు తమ్మారెడ్డి వ్యాఖ్యలతో కుదుపు

చిత్రసీమలో మరోమారు క్యాసింగ్ కౌచ్ దుమారం రేపుతోంది. తాజగా నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేసిన వ్యాఖ్యలు ఒక్కరిగా చిత్ర పరిశ్రమను కుదిపేశాయి. క్యాస్టింగ్ కౌచ్ లేదని చిరంజీవి అనగనే, గాయని చిన్మయి ఉందనేశారు. 'కాస్టింగ్ కౌచ్' లేదని మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో వేధింపులు లేవని కొట్టిపారేయలేమని ఆయన స్పష్టం చేశారు. అంతే కాదు ఒకప్పుడు జమిందారులు, రాజులు కేవలం అమ్మాయిలను అనుభవించడానికే సినిమాలు తీసేవారని, ఆ పరిస్థితి ఇప్పటికీ కొందరిలో కొనసాగుతోందని ఆయన కుండబద్దలు కొట్టారు. ప్రస్తుతం ఏడాదికి 200 సినిమాలు వస్తున్నాయని, అందులో కొందరు ఎందుకు సినిమాలు తీస్తున్నారో వాళ్లకే తెలియదని.. కేవలం అమ్మాయిలను లోబర్చుకోవడానికే అలాంటి వారు ఇండస్ట్రీలోకి వస్తుంటారని తమ్మారెడ్డి విమర్శించారు. అయితే, సీరియస్‌గా సినిమాలు తీసే పెద్ద దర్శకులు, నటులు



వీటికి దూరంగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. గాయని చిన్మయి గురించి మాట్లాడుతూ.. ఆమె వేధింపులపై పోరాడితే నిషేధం విధించడం దారుణమని, ఆమెను చూసి మహిళలు స్ఫూర్తి పొందాలని సూచించారు. పరిశ్రమలో వేధింపులు ఉన్న మాట వాస్తవమే అని, కానీ టాలెంట్ ఉంటే ఎవరూ తొక్కలేరని ఆయన పేర్కొన్నారు. ఎవరికైనా సమస్య వస్తే తాము అండగా ఉంటామని, అందరం కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం ,ఫిబ్రవరి,01,2026

## పట్లవీడు గ్రామం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

### లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసిన బత్తుల ఏడుకొండలు (బీసీ కొండలు)



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 31;**

"సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు" అనే నినాదంతో నాడు నందమూరి తారకరామారావు కి గుర్తుగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామం లో ఒకరోజు ముందుగానే అనగా జనవరి 31వ తేదీ రోజునే ఫిబ్రవరి నెల తాలూకా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్లవీడు టిడిపి సీనియర్ నాయకులు బత్తుల ఏడుకొండలు (బీసీ కొండలు) పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత పట్టిసీమలో పెన్షన్ కార్యక్రమం లో పాల్గొన్న

### ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి







**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, జనవరి 31,**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక భరోసా నెలవారి పింఛన్ల పథకంలో భాగంగా శనివారం ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పోలవరం మండలం, పాత పట్టిసీమ గ్రామంలోని లబ్ధిదారుల ఇంటింటికి సచివాలయ సిబ్బందితో పాటు వెళ్లి పెన్షన్లను ఆమె అందజేశారు. అనంతరం లబ్ధిదారుల కుటుంబ యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రతి నెల సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా, లేదా అంటూ ఆరా తీశారు. ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తున్నట్లు శాప్ డైరెక్టర్ జగదీశ్వరి కు లబ్ధిదారులు వివరించారు. ఆమె మాట్లాడుతూ... ఒక రోజు ముందుగానే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాదేపల్లి. కృష్ణ, పట్టీసీమ బూత్ ఇంచార్జ్ దాకె. ఆనంద్, జనసేన నాయకులు లోవిశెట్టి. వీరబాబు,నంగినిడి. బాబీ, యర్రమళ్ళ రాజు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జి.కొండూరులో ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ





**మైలవరం జనవరి 31: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల ఒకరోజు ముందుగానే నేడే జనవరి 31 పంపిణీ చేస్తుంది,

మైలవరం నియోజకవర్గ శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్, ఆదేశాల మేరకు జి.కొండూరు మండల కేంద్రంలో నేడు ఉదయం నుంచి సచివాలయ సిబ్బంది తెదేపా నాయకులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ల సొమ్మును పంపిణీ చేసారు,

ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధానకార్యదర్శి అంకెం సురేష్ , మైలవరం నియోజవర్గ బిజి సెల్ అధ్యక్షుడు పటాపంచుల నరసింహారావు , జి.కొండూరు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు వెంకటేశ్వరావు (బుల్లి) , గ్రామ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ బడుగు రమేష్ , మైలవరం నియోజకవర్గం తెలుగు రైతు ఉపాధ్యక్షులు దాసరి హనుమంతురావు, యూనిట్ కో యూనిట్ ఇంచార్జ్ లు బెజవాడ గణపతి రావు, పజ్జూరు శ్రీనివాసరావు, మేచారపు వెంకటరావు, వేల్పుల నాగరత్నం, పటాపంచుల వెంకటనారాయణ, చంద వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పంపిణీ.

**మైలవరం జనవరి 31: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**





ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గశీ లో ఫిబ్రవరి 1వ తేదీన ఆదివారం కావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఒకరోజు ముందే పెన్షన్లను ఇచ్చే కార్యక్రమం చేపట్టాలనిఅధికారులను ఆదేశించారు.మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు, జి. కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ కుమార్ , ఈ పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరు పెన్షన్లను పొందాలని, కూటమి ప్రభుత్వం మరింత మంచి కార్యక్రమాలతో మీకు తోడుగా ఉంటుందని ఆయన తెలియజేసి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో,జి కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు, బేతపూడి చిన్న నరసయ్య , బాదినేని సీతారామరాజు , గ్రామ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ బడుగు బుజ్జి బాబు , కమ్యూనిస్టు నాయకులు, బేతపూడి ఏసు ,పంది సాంబశివరావు , యద్దనపూడి శీను , కాంతయ్య , మరియు సచివాలయం సిబ్బంది, తదితరులు కలిసి పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేసిన డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్.





**మైలవరం జనవరి 31 : జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం కీర్తిరాయునిగూడెం గ్రామంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఏపీ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్లవారుజాము నుంచే పెన్షన్ పంపిణీ చేయడం రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు ఇచ్చే గౌరవం అని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని వైకాపా దుష్ప్రచారాలు నమ్మవద్దని,ఫేక్పార్టీచేసేదుష్ప్రచారాలు, దుష్పరిణామాలు ఎప్పటికప్పుడు పించన్ లబ్ధిదారులు తిప్పికొట్టాలని, మాకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల మా ఇంటి దగ్గరే పించన్ పంపిణీ చేస్తున్నారని మీ ద్వారావారికిబుద్ధిచెప్పాలని లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన :-టీడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 31:**

ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరు పంచాయతీ లో శనివారం పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్న ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి పాల్గొన్నారు

పెన్నపేరూరు లో పింఛన్ల కార్యక్రమం గురించి అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి మాట్లాడుతూ ఒక్కరోజు ముందే పేదలకి ఇచ్చే పింఛన్ల కార్యక్రమం ఎంతో అమోఘం అని, పేదల అవసరాలు తీర్చుకునేందుకు వీలుగా మా ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అందించే ఈ కార్యక్రమం ఎన్నడూ జరగలేదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి బి. లక్ష్మీనరసయ్య సీనియర్ నాయకులు జి . శ్రీనివాసులు రెడ్డి, యూనిట్ ఇంచార్జి కె. చంద్రపాల్, రామయ్య లక్షుమయ్య, సంటెయ్య వెంకటసుబ్బయ్య, అయ్యావారయ్య, రాజన్న, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎముకలు కొరికే చలిలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం

**31/01/2026,ఒంటిమిట్ట మండలం :**

పెన్నపేరూరు పంచాయతీ లో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్న ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి,. పెన్నపేరూరు లో పింఛన్ల కార్యక్రమం గురించి అధ్యక్షులు మాట్లాడుతూ ఒక్కరోజు ముందే పేదలకి ఇచ్చే పింఛన్ల కార్యక్రమం ఎంతో అమోఘం అని, పేదల అవసరాలు తీర్చుకునేందుకు వీలుగా మా ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అందించే ఈ కార్యక్రమం ఎన్నడూ జరగలేదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీ. లక్ష్మీనరసయ్య సీనియర్ నాయకులు +. శ్రీనివాసులు రెడ్డి, యూనిట్ ఇంచార్జి ఖ. చంద్రపాల్, రామయ్య లక్షుమయ్య, సంటెయ్య వెంకటసుబ్బయ్య, అయ్యావారయ్య, రాజన్న, తదితర నాయకులు



కార్యకర్తలు పాల్గొన్నారు.

## జడ్పీ భూములు పరిశీలన



**తాడేపల్లిగూడెం, జనవరి 31:**
**తాడేపల్లిగూడెం (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను లో ని జిల్లా పరిషత్ భూములను జడ్పీ చైర్మన్ గంటా పద్మశ్రీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ జడ్పీ భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయో, అవి ఎవరి చేతిలో ఉన్నాయో తెలుసుకోవడానికి వచ్చినట్లు ఆమె తెలిపారు.

ఈ భూములు పై విఆర్ఓ దివ్య మాట్లాడుతూ ఆరుగొలను రెవెన్యూ పరిధిలో 115 ఎకరాలు జడ్పీ భూములు ఉన్నాయని తెలిపారు.

ఈ భూములు ఆరుగొలను, కొత్తూరు, జగన్నాథపురం, లింగారాయుడు గూడెం గ్రామాల పరిధిలో ఉన్నాయని తెలిపారు. ఆయా భూముల్లో వరి సాగు అవుతోందని చెప్పారు. జడ్పీ భూములు సాగు చేసుకునేవారు లీజు ఎంత కాలానికి ఇచ్చారు, అవి సక్రమంగా కడుతున్నారా లేదా అని జెడ్పీ చైర్మన్ పద్మశ్రీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆరుగొలను రెవెన్యూ పరిధిలో ఎన్ని ఎకరాలు జడ్పీ భూములు ఉన్నాయో వివరించాలని కోరారు. ఆరుగొలను గ్రామ పరిధిలో 30 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నాయనివాటిని39మందిసాగు చేసుకుంటున్నారని తెలిపారు. రెవెన్యూ పరిధిలో 115 ఎకరాల్లో కొంతమంది లీజు కడుతున్నారని కొను భూములు కోర్టులో ఉన్నాయని కొన్ని భూములు కోర్టు వివాదాల్లో ఉన్నాయని చెప్పారు. భూములు కొన్ని బడా బాబులు చేతిలో ఉన్నాయని వాటిని తీసుకోవడానికి త్వరలో గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి తమ భూముల స్థితిగతులను తెలుసుకుంటామని తెలిపారు. జడ్పీ భూములు తప్పకాలు జరగకుండా తీసుకోవాలని వీఆర్వో దివ్య ను జిల్లా పరిషత్ చైర్మన్ పద్మశ్రీ ఆదేశించారు. జడ్పీ చైర్మన్ వెంట సీఈఓ, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఎండిఓ, సర్పంచ్ పీతల బుచ్చిబాబు, పంచాయతీ కార్యదర్శి రవిచంద్ర, తదితరులు ఉన్నారు.

## తిరుమలలో చేసింది మహా పాపం - అదే వైసీపీకి అయింది పెద్ద శాపం

### చింతలపూడి ఏఎంసీ చైర్మన్ దుర్గ పార్వతి మధుబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిదరాల మధుబాబు వెల్లడి.

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జనవరి 31**

తిరుమల తిరుపతి దేవస్థానంలో అత్యంత పవిత్రంగా భావించే స్వామివారి లడ్డు ప్రసాదంలో గత వైసీపీ ప్రభుత్వంలో కల్తీ నెయ్యి ఉపయోగించారనే అంశంపై ఏర్పాటుచేసిన షిఫ్ట్ తమ చార్జి షీట్ నివేదికలో కల్తీ వాస్తవమే అంటూ ధృవీకరించిన నేపథ్యంలో ఏఎంసీ చైర్మన్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులతో కలిసి "మహా పాపం – కల్తీ నిజం" అనే కార్యక్రమం లో భాగంగా జనసేన పార్టీ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంతో పవిత్రమైనటువంటి తిరుమల పుణ్యక్షేత్రంలో కల్తీ నెయ్యి ద్వారా లడ్డూలు తయారు చేసి ఘోర అపచారానికి పాల్పడ్డారు కాబట్టే ఆ శాపం తగిలి వాళ్లు ఈనాడు అధికారానికి దూరం అయ్యారని అన్నారు.

ఈనాటికి వైసిపి దిగజారుడు రాజకీయాలు మానుకోకుండా, బకాయింపులతో వాస్తవాన్ని మరుగున పెట్టి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని,




గోడల మీద బొమ్మలు వేయించుకొని నా సర్వేయర్లతో పని చేస్తున్నారని చెప్పే జగన్, ప్రభుత్వంలో అధికారులు సిబ్బంది ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న వాళ్ళకి పనిచేస్తారనే కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడటం అతని అవగాహనా రాహిత్యం అని అన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కూటమీ ప్రభుత్వం , నిజాయితీగా నీతివంతమైన పాలనను ప్రజలకు అందిస్తుందని, గత పాలకులు రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేస్తే కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తుందని తెలిపారు.

గతంలో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుపతిలో జరిగే కల్తీ లడ్డు వ్యవహారంపై అనుమానం వ్యక్తం చేశాం. నాడు మేము చెప్పినట్లు గానే.. నేడు సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తు నిగ్గు తేల్చింది. నెయ్యిలో కల్తీ జరిగిందని, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారికి ప్రసాదాలు తయారు చేశారని సిట్ దర్యాప్తు, ఛార్జ్ షీట్ ల ద్వారా బట్టబయలైంది... వైసీపీ నేతలు ఏం సమాధానం చేపుతారు?

దేవదేవుడి ప్రసాదం విషయంలో జరిగిన ఈ మహా కల్తీ గుట్టు రట్టయింది... "మేము ఏ తప్పూ చేయలేదు" అని అన్న వైసీపీ నాయకుల ముఠా ఇప్పుడు ఏమంటారు?

కనీసం చుక్క పాలు లేకుండా పూర్తిగా రసాయనాలతో 'నెయ్యి' తయారు చేసి కోట్లాది లడ్డూలు సరఫరా చేశారు. ఇలాంటి అభూత 'ఇన్నోవేషన్' కు వైసీపీ ముఠాకు నోబెల్ కెమిస్ట్రీ అవార్డు ఇవ్వాల్సిందే ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## తెల్ల తెల్లవారగానే పెన్షన్ల లక్ష్మీ తలుపు తట్టింది – ప్రతి ఇంట్లో పండగ తెచ్చింది : యాగంటి మల్లిఖార్జునరావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 31;**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాలతో ఒకరోజు ముందుగానే ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం తెల్లవారుజామునే మాచర్ల నియోజకవర్గంలో ప్రారంభమైంది. మాచర్ల పట్టణంలోని వివిధ వార్డులలో పెన్షన్లు పంపిణీ చేశారు. వారితోపాటు మాజీ వార్డు కౌన్సిలర్లు మంజుల వెంకటేశ్వర్లు ,బండ్ల శీను, చందు గౌడ్,పిన్నంశెట్టి కృష్ణ, కూటమి నాయకులు మరియు సచివాలయం ఉద్యోగస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ.. ఇంటింటికి వెళ్లారు తలుపు తట్టారు, చంద్రన్న పంపారు మీకు ఒక రోజు ముందుగా పెన్షన్ ఇస్తున్నామని ప్రతి పింఛనుదారుల్ని చిరునవ్వుతో పలకరించారు.

ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా 19 నెలల నుండి మీ పాలనలో ఒకటవ తేదీనే పెన్షన్లు





ఇస్తున్న ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అని, ఆంధ్ర రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ అధికమిస్తూ ప్రతి అవ్వా, తాత చిరునవ్వుతో కూటమి పాలనలో ఆనందంగా ఉండాలన్న కూటమి నేతల సంకల్ప దీక్షతో పెన్షన్లు పంపిణీ చేస్తున్నాం

అని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం యొక్క సంపూర్ణ సహకారంతో మాచర్ల నియోజకవర్గ ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకునేందుకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు అని వెల్లడించారు. ముఖ్యంగా మాచర్ల పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా 10 కోట్ల అభివృద్ధి పనులతో ముందుకు తీసుకు వెళుతున్నాం అని, మౌలిక సదుపాయాల కల్పన, ఇంటింటికి కులాయి ఏర్పాటు, తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అని వెల్లడించారు. అదేవిధంగా నియోజకవర్గంలో కూడా గ్రామ గ్రామాన అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. అభివృద్ధి ప్రభుత్వాన్ని ఆదరించండి దీవించండి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం జెండాను ఎగరవేద్దాం – కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇద్దాం అని యాగంటి మల్లిఖార్జునరావు పిలుపునిచ్చారు.

## పొందుగల లో ముందుగానే ఎన్టీఆర్.భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన కూటమి.

**మైలవరం జనవరి 31: జనసముద్రం న్యూస్ ప్రతినిధి,:**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పొందుగల గ్రామంలో మైలవరం నియోజకవర్గం శాసన సభ్యుడు .వసంత వెంకట కృష్ణ ప్రసాద్ .ఆదేశానుసారం గ్రామ తెలుగు దేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో తెలుగు దేశం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్ టి ఆర్.భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్లను పంపిణీ చేయటం జరిగినది.ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతినెలా 1వ తేదీన ఎలాంటి ఆటంకమూ లేకుండా పెన్షన్ల పంపిణీ జరుగుతోంది.

కేటగిరీల వారీగా రూ.4 వేల నుంచి 15 వేల వరకూ ఈ పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు అందిస్తున్నాం.వృద్ధాప్యపెన్షన్లబ్దిదారులకు ఏటా రూ.48 వేల చొప్పున, డయాలసిస్ రోగులకు ఏడాదికిరూ.1.20 లక్షల చొప్పున అందుతోంది.

పూర్తిగా మంచానికే పరిమితమైన దీర్ఘకాలిక రోగులకు రూ.1.80 లక్షల చొప్పున ఏడాదికి ఆర్థిక



సాయం అందిస్తున్నాం.

దేశవ్యాప్తంగా ఏరాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో లబ్దిదారులకు ఆర్థిక సాయం అందటం లేదు.కేవలం పెన్షన్ల కోసమే ఇప్పటి వరకు రూ.50,763 కోట్లు ఖర్చు పెట్టాం. దేశంలోనే ఇది అతిపెద్ద డీబీటీ కార్యక్రమం.

పార్టీలకు అతీతంగా ఎవరు అర్హులున్నా పెన్షన్లు పథకాలు అందిస్తున్నాం.

అదేవిధంగా పొందుగల గ్రామంలో ప్రతినెల పెన్షన్ల నిమిత్తం 4,343,000/- ఖర్చు చేస్తుంది. తెలియచేశారు.ఈ సమయానికి పొందుగల& అనంతవరం గ్రామంలో 85% ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ జరిగినది.ఠఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రంగారావు పంగిడి నీటిపారుదల శాఖ అధ్యక్షుడు బోందలపాటి సుధాకర్, ఉప్పు రాజు గోపాల్ , ఎక్స్ ,ఎంపీటీసీ. సంకటి గోపి, వీఆర్వో జ్యోతి, వార్డు నెంబర్లు , గ్రామ ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి.

**మైలవరం జనవరి 31: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడం గ్రామానికి చెందిన శివరామకృష్ణ, శైలజ దంపతుల కుమార్తె, రవి మనవరాలు క్లింకార మొదటి పుట్టినరోజు వేడుకలు జి కొండూరు మండలం వెల్లటూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు.




ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, అప్పిడి మధుసూదన్ రెడ్డిలు క్లింకారకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## పాత్రికేయ మిత్రులకు ఆహ్వానం

**"నేడుఇంటర్నేషనల్ వైస్ ఆఫ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న డాక్టర్ కోన శ్రీనివాసరావు "**




**తాడేపల్లిగూడెం (జనసముద్రం న్యూస్ ప్రతినిధి)**
తాడేపల్లిగూడెం జాతీయ రహదారి పక్కన గల కమ్మ కళ్యాణమండపం ఉదయం 9 గంటలకు జరుగు ప్రమాణస్వీకారం మహోత్సవానికి భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. సుమారు 5000 మందికి కావలసిన ఆహారపానియాలు ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంటు సభ్యులు టీజీ వెంకటేష్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేష్, పలువురు శాసనసభ్యులు ప్రముఖులు హాజరుకానున్నారు. ఉదయం భారీ ర్యాలీ నడుమ టీజీ వెంకటేష్ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రం వద్దగల ఎం.వి.ఆర్ గ్రాండ్ హోటల్ నుండి కమ్మ కళ్యాణ మండపం వద్దకు బైక్ ర్యాలీతో ఆర్యవైశ్య ప్రముఖులు స్వాగతం పలకనున్నారు. ప్రమాణ స్వీకార తదనంతరం సుమారు 15 లక్షల రూపాయల విలువైన సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పలువురు నిరుపేద ఆర్యవైశ్యులకు వంద గ్రైండర్లు, 30 కుట్టు మిషన్లు, ప్రతిభ కలిగిన ఆర్యవైశ్య విద్యార్థులకు 20 లాప్టాప్ లు, పలు సేవా కార్యక్రమాలను ముఖ్యఅతిథి వెంకటేష్ చేతుల మీదుగా అర్హులకు అందించనున్నారని నిర్వాహకులు తెలియజేశారు.

## చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి

**మైలవరం జనవరి 31: జన సముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడం గ్రామానికి చెందిన శివరామకృష్ణ, శైలజ దంపతుల కుమార్తె, రవి మనవరాలు క్లింకార మొదటి పుట్టినరోజు వేడుకలు జి కొండూరు మండలం వెల్లటూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, అప్పిడి మధుసూదన్ రెడ్డిలు క్లింకారకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, నిండు నూరేళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.




## వృద్ధులను ప్రేమతో చూడండి:ఎమ్మెల్యే బొలిశెట్టి"



**తాడేపల్లిగూడెం (జనసముద్రం న్యూస్ ప్రతినిధి).**
కుటుంబంలో ఉన్న తల్లిదండ్రులు తదితర వృద్ధులను ప్రేమతో చూడాలని,వారి ఆలనా పాలన పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వం విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.
33 వ వార్డు లో వృద్ధాప్య పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులను ఆదరించాలని,ఆరోగ్య సమస్యలను పట్టించుకుని భరోసా కల్పించాలని అన్నారు. ప్రభుత్వం నుంచి కొంత ఆసరా కల్పించే ఉద్దేశంతో పింఛన్లను ఇస్తున్నామని కానీ కుటుంబ సభ్యుల ప్రేమ, ఆదరణలే వృద్ధుల ఆరోగ్యానికి కీలకమని సూచించారు.కుటుంబం కోసం కష్టపడి,ఎన్నో త్యాగాలు చేసిన వృద్ధులను ఆదరించటం ప్రతి ఒక్కరి బాధ్యతని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యేసు బాబు, తెలుగుదేశం పార్టీ జిల్లాఆర్గనైజింగ్ సెక్రటరీ వాడపల్లి సుబ్బరాజు, జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, పెంటపాడు మండలం జనసేన అధ్యక్షుడు పుల్ల బాబి, చాపల రమేష్,పైబోయిన రఘు, పాలూరి వెంకటేశ్వర రావు, పైబోయిన వెంకటరామయ్య, మద్దిపాటి ధర్మేంద్ర,, ఏపూరి సాయి పడాల శ్రీను రామ లక్ష్మణ్, పేతిన గిరి,తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కోఆర్డినేటర్ గా దండు నాగేశ్వరరావు

**జనసముద్రం న్యూస్,బీచ్ రోడ్డు,విశాఖపట్నం,ఫిబ్రవరి1**



ఈరోజు అనగా తేదీ 30-01-2026 సాయంత్రం 6 గంటలకు గవర్నర్ గారి కార్యాలయం, తాటిచెట్లపాలెం, విశాఖపట్నం నందు డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ ఆర్ ఆర్ ఎస్ మహేష్ గారి అధ్యక్షతన జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 101 జిల్లా స్థాయి సమీక్ష సమావేశం లో శ్రీ పీజీ గుప్తా, AVP గారు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగినది. ఈ సమావేశంలో ఆర్ సి-5 శ్రీ టి రంగారావు, DGE శ్రీమతి జ్యోతి కమల, క్యాబినెట్ సెక్రటరీ శ్రీ బలిరెడ్డి సత్యనారాయణ, జోనల్ కోఆర్డినేటర్ గా ఎంపికైన శ్రీ దండు నాగేశ్వరరావు, ఐటి కోఆర్డినేటర్ శ్రీమతి పద్మజ, జాయింట్ సెక్రెటరీ శ్రీ సురేష్ బాబు, జాయింట్ ట్రెజరర్ శ్రీమతి రాధా, క్యాబినెట్ జాలివాకర్ శ్రీ ఎంవీవీఎస్ రెడ్డి తదితర స్టీరింగ్ కమిటీ సభ్యులు పాల్గొని జిల్లాలో వాకర్స్ ఐక్యతకు ప్రణాళికలు సిద్ధం చేస్తూ, క్లబ్స్ ప్రమాణస్వీకారం, ఎఫిలియేషన్ ఫీజు క్లబ్బుల నుండి సేకరించడం, మంత్లీ రిపోర్ట్స్ ఏడో తారీఖు లోగా చేరే విధంగా క్లబ్బులను ప్రోత్సహించడం, ఎం జి ఎఫ్, మేజర్ డోనర్స్ ను ప్రోత్సహించడం, క్లబ్బులు ను విజిట్ చేస్తూ కార్యక్రమాల రూపకల్పంలో సలహాలు సూచనలు ఇవ్వడం, ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గారి ఆదేశముల మేరకు వారు అప్పగించిన బాధ్యతలు నెరవేరే విధంగా టీం వర్క్ తో అందరూ వర్క్ డిస్ట్రిబ్యూట్ చేసుకొని పురోగతి సాధించి జిల్లాను నెంబర్ వన్ పొజిషన్లో ఉంచడానికి తగు విధంగా మోటివేట్ చేసి సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏవిపి శ్రీ పీజీ గుప్తా గారిని, జోనల్ కోఆర్డినేటర్ శ్రీ దండు నాగేశ్వరరావు గారిని గవర్నర్ శ్రీ ఆర్ ఆర్ ఎస్ మహేష్ గారు సత్కరించడం జరిగింది. సమీక్ష సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగినది. స్టీరింగ్ కమిటీ సభ్యులకు పూర్తి అవగాహన కల్పించిన తరువాత ప్రతి ఒక్క సభ్యుడు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. చివరగా గవర్నర్ గారు అందరికి ధన్యవాదములు తెలిపినారు.

## పట్లవీడు లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేసిన బోయిన చిన్న లింగయ్య



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 31;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామం లో ఒకరోజు ముందుగానే అనగా జనవరి 31వ తేదీ రోజునే ఫిబ్రవరి నెల తాలూకా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమంలో కండ్లకుంట సొసైటీ ఛైర్మన్, పట్లవీడు టిడిపి సీనియర్ నాయకులు బోయిన చిన్న లింగయ్య పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 31:**
ఒంటిమిట్ట మండలం, నరవకాటి పల్లి గ్రామం లో ఒక్కరోజు ముందుగా శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "పేదల సేవలో - ఎన్టీఆర్ భరోసా పెన్షన్ " కార్యక్రమంలో భాగంగా పింఛన్లను టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఒంటిమిట్ట మండల టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రహిమాన్, మండల టీడీపీ ఎస్సి సెల్ అధ్యక్షుడు వి. నరసింహులు, కార్యకర్తలు కలిసి పెన్షన్ ఇంటింటికి వెళ్లి పంపిణి చేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ దినేష్, శైలజ, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పాతవెలుగుబంధలో పెన్షన్ల పంపిణీ :

**పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల, జాయింట్ కలెక్టర్ మేఘస్వరూప్**




**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, జనవరి 31, జనసముద్రం న్యూస్ :**
రాజానగరం మండలంలోని పాతవెలుగుబంధ గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా సాగింది. ఫిబ్రవరి 1 ఆదివారం కావడంతో, ప్రభుత్వం ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్లను అందజేసింది.
ఈ కార్యక్రమంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని, కొత్త విధానాల ద్వారా అర్హులందరికీ పెన్షన్లు అందేలా చూస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ, డి ఆర్ డి ఏ అధికారులు, సచివాలయ సిబ్బందితో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ ఆధ్వర్యంలో పదవి విరమణ కార్యక్రమం




**జి కొండూరు,జనవరి :31 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి)**
ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలం జి.కొండూరు విద్యాశాఖ అధికారి-1 పీవీ నరసింహారావు, మండల విద్యాశాఖ అధికారి-1, జి కొండూరు మండలం వారి పదవి విరమణ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, మండల పరిషత్ అధ్యక్షులు వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ ఆధ్వర్యంలో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ,ఉపాధ్యాయులు, మండల పరిషత్తు ఉద్యోగులు , పాల్గొని విద్యాశాఖ అధికారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నవరంలో వైభవంగా స్వామివారి ప్రాకార సేవ



**తూర్పుగోదావరి జిల్లా, ప్రత్తిపాడు,అన్నవరం, జనవరి 31, జనసముద్రం న్యూస్:**
రత్నగిరిపై వెలసిన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో శనివారం రాత్రి ప్రాకార సేవ అత్యంత వేడుకగా జరిగింది. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారు ఆలయ ప్రాకారంలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. గోవింద నామస్మరణతో రత్నగిరి క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా, భక్తులు స్వామివారిని దర్శించుకుని తన్మయత్వం చెందారు.

## గోవింద నామస్మరణతో మార్మోగిన చిన్న వెంకన్న క్షేత్రం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 31 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ప్రీతికరమైన రోజు కావడంతో ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది.గోవిందనామాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్ 5 కంపార్ట్మెంట్లు, దర్శనం క్యూలైన్లు, ప్రసాదం టికెట్లు కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు,నిత్య అన్నదానం భక్తులతో పోటెత్తాయి. దర్శనానికి సుమారు మూడు గంటల సమయం పట్టింది. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలో దర్శనానికి అనుమతించారు. శ్రీవారి నిత్య కల్యాణంలో 75 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి వై. భద్రాజి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైనా అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

## జి కొండూరు మండల క్లస్టర్ ఇంచార్జ బోర్ర అశోక్ ఆధ్వర్యంలో వృద్ధాప్యం పెన్షన్



**మైలవరం జనవరి 31: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన మోదుగు బాబురావుఇటీవలగుండె సంబంధిత శస్త్రచికిత్స చేయించుకుని హాస్పిటల్ నందు ఉండగా ఆయనకు పెన్షన్ సొమ్మును మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్. ఆదేశానుసారం హాస్పిటల్ కి వెళ్లి జి.కొండూరు మండల క్లస్టర్ ఇంచార్జ్ బొర్రా అశోక్ ఆధ్వర్యంలో వృద్ధాప్య పెన్షన్ 4 వేల రుపాయలను అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొర్రా వెంకటేశ్వరరావు , సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## తొర్రేడులో 'పల్లెవనం' మొక్కలు నాటిన ఎమ్మెల్యే గోరంట్ల, రుడా ఛైర్మన్ బొడ్డు



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 31, జనసముద్రం న్యూస్ :**
"పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" అనే నినాదంతో పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పిలుపునిచ్చారు.
శనివారం తొర్రేడు గ్రామంలో నిర్వహించిన 'పల్లెవనం' కార్యక్రమంలో ఆయనతో కలిసి రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ మనిషి మనుగడకు ప్రాణాధారమైన చెట్లను కేవలం నాటడమే కాకుండా, వాటిని బిడ్డల్లా సంరక్షించాలని అన్నారు. అలాగే బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమాలను ఒక ఉద్యమంలా చేపట్టడం జరిగిందని అన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, కొత్తపేట, జనవరి 31, జనసముద్రం న్యూస్ :**
నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక భద్రత పింఛన్ల పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం కొమరాజులంకలో ఆదివారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సెలవు దినం అయినప్పటికీ, లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ముందే పింఛన్లు పంపిణీ చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు.
ఈ సందర్భంగా కొత్తపేట నియోజకవర్గంలో మొత్తం 42,069 మంది లబ్ధిదారులకు రూ. 18 కోట్ల 30 లక్షల 30 వేల రూపాయలను పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చేసిన పాపానికి 'పాప పరిహార పూజలు': మార్గాని భరత్




**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 31, జనసముద్రం న్యూస్ :**
తిరుమల లడ్డు ప్రసాదం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ప్రచారం చేసి, హిందువుల మనోభావాలను దెబ్బతీశారని మాజీ ఎంపీ మార్గాని భరత్ ధ్వజమెత్తారు. చంద్రబాబు చేసిన ఈ 'ఘోర అపచారం' వల్ల రాష్ట్రానికి కీడు జరగకూడదని ఆకాంక్షిస్తూ, రాజమండ్రి దానవాయిపేటలోని టీటీడీ కళ్యాణ మండపం వద్ద ఆయన పాప పరిహార పూజలు నిర్వహించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎన్డీడీబీ, ఎన్డీఆర్ఏ ల్యాబ్‌లు నిర్వహించిన పరీక్షల్లో నెయ్యిలో జంతువుల కొవ్వు లేదని తేలిందని, దీంతో చంద్రబాబు కుట్ర బట్టబయలైందని భరత్ పేర్కొన్నారు. పవిత్రమైన ప్రసాదాన్ని ఆయుధంగా మార్చుకుని చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మరియు లోకేష్‌లు కలిసి రాష్ట్రవ్యాప్తంగా విష ప్రచారం చేశారని ఆయన మండిపడ్డారు. పరీక్షలు చేసిన నెయ్యి ట్యాంకర్లు చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే సరఫరా అయ్యాయని, ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థకు టెక్నికల్ క్లియరెన్స్ ఇచ్చింది కూడా గత చంద్రబాబు ప్రభుత్వమేనని భరత్ స్పష్టం చేశారు. రాజకీయాల కోసం దేవుడిని కూడా వదలని చంద్రబాబు కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. తిరుమల ఆలయ ప్రతిష్టను దెబ్బతీసినందుకు కూటమి నాయకులు ఏ విధంగా ప్రాయశ్చిత్తం చేసుకుంటారని ఆయన ప్రశ్నించారు.
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ప్రగడవరం గ్రామంలో మహిళ పై కేసు నమోదు చేయడమైనది

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జనవరి31**
డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు శ్రీమతి .శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు.కె.వి.యన్.ప్రభు కుమార్ , డీపీవు ఏలూరు జిల్లా ఆవులయ్య ఆదేశాల ప్రకారం చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో ఎక్సైజ్ నేరములంకొరకు విస్తృత దాడులు నిర్వహించగా బాలిన లీలా కుమారి అను మహిళ వద్ద నుండి (1) లీటరు నాటు సారాయి స్వాధీన పరచుకొని ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది!
అలాగే చింతలపూడి మండలంలో పాత నాటు సారాయి నిందితుడు అయిన భూక్యా రాములు ను మండల తహసీల్దార్ వారు ఎదుట హాజరు పరచగా , మండల మేజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ బాండ్ విధించారు!
అలాగే టి.నర్సాపురం మండలం లోని పలు మద్యం షాపులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి , పలు సూచనలు ఇచ్చినారు!
ఈ దాడుల లో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ లు అబ్దుల్ ఖలీల్ , ఎస్ ఐ. జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ.పి.అశోక్ తెలిపినారు.



# రూ.6 కోట్లతో 'పల్లెపండుగ 2.0' కింద అభివృద్ధి పనులు.





**మైలవరం జనవరి 31: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లామైలవరం నియోజకవర్గంలోని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు 'పల్లెపండుగ 2.0' కింద రూ.6 కోట్లు మంజూరు చేశామని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్. వెల్లడించారు.
విజయవాడ రూరల్ మండలంలోని రాయనపాడు గ్రామంలో రూ.30 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు, పైడూరుపాడు గ్రామంలో రూ.20 లక్షల నిధులతో సీమెంట్ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ శనివారం శంకుస్థాపన చేశారు. పలువురు లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.గోకులంషెడ్నుప్రారంభించారు.పల్లెపండుగ 2.0 కార్యక్రమం కింద గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మారుతున్నాయన్నారు.
అభివృద్ధి పనులు నాణ్యతతో సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధాని మోడీ ఆశీస్సులు, దార్శనికులు సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్. పాలనలో రాష్ట్రం పురోగమిస్తుందన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త మృతి





**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 1 పుల్లలచెరువు.:**
మండల కేంద్రమైన పుల్లలచెరువు కు చెందిన సీనియర్ వైఎస్ఆర్ సీపీ కార్యకర్త లింగంగుంట్ల వెంకటేశ్వర్లు శుక్రవారశే మృతి చెందడం జరిగింది. వెంకటేశ్వర్లు మృతితో కుటుంబం, బంధువుల్లో విషాదఛాయలు అములు కొన్నారు. మరణ వార్త తెలుసుకున్న మాజీ ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లు మంచి వ్యక్తిగా పేరు పొందాడని, వెంకటేశ్వర్ల మృతి వైసీపీకి తీరని లోటని, ఆయన పార్టీకి చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని సంతాపం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కే జానకి రఘు వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు,మాజీ పిఆర్ఓ బంక శ్రీను, చాపలమడుగు సర్పంచ్ సత్తిరెడ్డి, మల్లా పాలెం సర్పంచ్ సుబ్బారెడ్డి, నాయకులు భూమిరెడ్డి సుబ్బారెడ్డి, రోషి రెడ్డి, కోటిరెడ్డి నియోజకవర్గ వాలంటీర్ల విభాగం అధ్యక్షులు ముద్దా వాసు, కుడుముల కాశయ్య, కంచర్ల దినేష్, వేముల వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు వేముల రవణమ్మ, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ ప్రసాద్, నీలం దానియేలు, హరి నాయక్, ఇసాక్, నాసరయ్య, వైసీపీ కార్యకర్తలు, కుటుంబం సభ్యులు పాల్గొన్నారు

# అంగన్వాడీల సమస్యలపై ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె గోడపోస్టర్లు ఆవిష్కరణ

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్,జనవరి 31,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, పొంగుటూరు సెక్టార్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ పథకానికి సరిపడా నిధులు కేటాయించకపోవడం వల్ల అంగన్వాడీల సమస్యలు తీవ్రంగా మారాయని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పి. భారతి అన్నారు.
ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెకు సంబంధించిన గోడపోస్టర్లను ఆమె కొయ్యలగూడెంలోని పొంగుటూరు సెక్టార్లో ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా పి. భారతి మాట్లాడుతూ 2014 నుంచి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు వేతనాలు పెంచలేదని, అలాగే 2017 నుంచి లబ్ధిదారుల ఆహారానికి సంబంధించిన నిధులు కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారుల సంఖ్య తగ్గించడానికే పోషణ్ ట్రాకర్, ఈ-కేవైసీ యాప్లను తీసుకొచ్చారని, దీని కారణంగా అంగన్వాడీలపై వేధింపులు పెరిగాయని తెలిపారు. 2022లోసుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా అంగన్వాడీలకు గ్రాట్యుటీ చట్టం అమలు చేయాలని తీర్పు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో 42 రోజుల సమ్మె పోరాటాల ఫలితంగా గ్రాట్యుటీ అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చినా, ఇప్పటివరకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించలేదని విమర్శించారు. ఇటీవల గుజరాత్ హైకోర్టు అంగన్వాడీ వర్కర్లకు



రూ.24,800, హెల్పర్లకు రూ.20,300 గ్రాట్యుటీ ఇవ్వాలని ఇచ్చిన తీర్పును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.
ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శుక్ల బోయిన రాంబాబు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ అమలైతే భవిష్యత్తులో సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కోడ్స్ ప్రకారం రోజుకు రూ.178 కనీస వేతనం నిర్ణయించడం ద్వారా నెలకు కేవలం రూ.5,340 ఇస్తే సరిపోతుందనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులను రెగ్యులర్ చేయకుండా ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ తీసుకురావడం వల్ల శాశ్వత ఉద్యోగాలే లేకుండా పోతాయని తెలిపారు. పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.
కావున ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు అందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో రాజామణి, నాగదేవి, కాశీ పద్మ, మేరీ, భాగ్యకుమారి, సునీత, రాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు

# మ్యాట్రిమోనీ మోసగాడు అరెస్ట్: 75 లక్షల సొత్తు, రెండు కార్లు, రెండు ఫోన్లు రికవరీ

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 31, జనసముద్రం న్యూస్ :**
పెళ్లి పేరుతో మ్యాట్రిమోనీ వెబ్ సైట్ల ద్వారా మహిళలను నమ్మించి మోసం చేస్తున్న అంతర్రాష్ట్ర మోసగాడు చల్లా నారాయణను రాజమండ్రి త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి 75 లక్షల రూపాయల విలువైన బంగారు నగలు, రెండు కార్లు మరియు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ శ్రీకాంత్ తెలిపారు. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన నిందితుడు తెలుగు మ్యాట్రిమోనీ, షాదీ డాట్ కామ్ లలో భర్తలు చనిపోయిన లేదా ఒంటరిగా ఉంటున్న మహిళలే లక్ష్యంగా ప్రొఫైల్స్ ఎంచుకునేవాడు.
తాను బంగారపు వ్యాపారిని అని నమ్మబలికి, జాతక దోషం ఉందనే వంకతో పూజల కోసం వారిని





రాజమండ్రి పుష్కర ఘాట్లకు పిలిపించేవాడు. స్నానం చేసే సమయంలో నగలను తీసి బ్యాగులో పెట్టమని చెప్పి, వారు దుస్తులు మార్చుకునే లోపు ఆ నగలతో కారులో పరారయ్యేవాడు. హైదరాబాద్, విశాఖపట్నం, కడప, శ్రీకాకుళం మరియు నెల్లూరు జిల్లాలకు చెందిన మహిళలు బాధితులు.
రాజమండ్రిలో 5 కేసులు సహా గతంలో చిత్తూరు, తిరుపతి, వైజాగ్ మరియు కర్ణాటకలో నిందితుడిపై మొత్తం 8 కేసులు ఉన్నాయి. నిందితుడిపై గతంలో హత్య, రేప్, పోక్సో మరియు దోపిడీ కేసులు కూడా నమోదయ్యాయి. ఇతనిపై పలమనేరులో రౌడీషీట్ కూడా ఉంది. ఈ కేసును ఛేదించిన ఇన్స్పెక్టర్ ఏ.వి. అప్పారావు మరియు వారి బృందాన్ని జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ అభినందించి రివార్డులు ప్రకటించారు.

# కొండమాచు పల్లె లో పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 3 1:**
కొండ మాచుపల్లి గ్రామపంచాయతీలో శనివారం పింఛన్ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలోఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు సాధు శ్రీనివాసులు టిడిపి సీనియర్ నాయకులు ఎంపీ శేషాద్రి ఎంపీ కృష్ణమూర్తి పాల్గొన్నారు

# ప్రతి శనివారం శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో 300 మందికి అన్నప్రసాద పంపిణీ



**జనసముద్రంన్యూస్, కారంపూడి, జనవరి 31;**
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈ వారం దాతలుగా దేవి శెట్టి అమర నాగేశ్వరావు ధర్మపత్ని కృష్ణవేణి కూతురు మహేశ్వరి కుమారుడు లిఖిత్ ప్రణవ్ గుప్త సహకారంతో 300 మందికి భోజనాలు పంపిణీ నిర్వహించడం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి. రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు మాడిశెట్టి పుష్పలత, సముద్రాల పద్మ, వుటుకూరి వాణి, గుండా మహేశ్వరి, చింతల శారద, వుటుకూరి వెంకాయమ్మ, బచ్చు నాగమణి, మద్దు వర్ధని, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జనవరి 31;**
పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో ఫిబ్రవరి 12వ తేదీన దేశ వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నామని సమ్మెకు సహకరించాలని మున్సిపల్ కార్యాలయంలో సమ్మె నోటీస్ ని అందజేయడం జరిగింది.
సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ 12వ తేదీన జరిగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొంటారని వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి



కాసా రాంబాబు, ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటిరంగయ్య, పార్టీ ఏరియాకార్యదర్శి చక్రవాకం సత్యనారాయణ రాజు, సిపిఐ మండల కార్యదర్శి రోడ్డ అంజిరెడ్డి,ఏఐటియుసినాయకులుడేవిడ్,జక్రం,యు.రాజు ,జమ్ములవెంకటేశ్వర్లు,నిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

**కామవరపుకోట జనసముద్రంన్యూస్, (ఫిబ్రవరి 1)**
అభివృద్ధి ధ్యేయంగా నేటి కూటమి ప్రభుత్వం నియోజవర్గ స్థాయిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆడమిల్లి పంచాయతీ పరిధిలో సర్పంచ్ గూడపాటి కేశవరావు అధ్యక్షతన అవ్వ తాత చిరునవ్వులకు ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. మౌలిక సదుపాయాలు కల్పన ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో నేడు జాబ్ మేళా లో 17 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ మేళాకు 112 మంది యువతీ యువకులు హాజరు కాగా 54 మంది కొలువు తీరారని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఎం మల్లేశ్వరరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, మండల పార్టీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, జిల్లా ఉపాధి అధికారి కే ప్రవీణ్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# పార్వతీపురంలో ఆయుష్ వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్



**(జనసముద్రం )(నాయక్) (రాజుపాలెం) :**
మండలం పార్వతీపురం నందు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన మరియు ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు ఆయుష్ వైద్య శిబిరము నిర్వహించి కాచి వడపోసిన నీటిని త్రాగవలెను వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరిచి చలికి పూర్తిగా నిండుగా ఉండే చలి కోట్లు ధరించవలెను చర్మ పగుళ్లకు వెన్న వ్యాసులను మేయిశ్చరైజర్ చూసుకోవాలి దోమ కాటు వలన వచ్చే వ్యాధులు ఒకటి మలేరియా రెండు ఫైలేరియా మూడు చికెన్ కన్య 4 డెంగ్యూ 5 సైన్పూ మొదలగు వ్యాధులు వస్తాయని వాటి నివారణ తెలియపరచి గ్రామస్తులకు కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి దినచర్య రుతు చర్య యొక్క ప్రాధాన్యత తెలియపరిచి వాత రోగాలకు దీర్ఘకాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు చర్మవ్యాధులకు సీజనల్ వ్యాధులకు మరియు వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవడానికి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆయుష్ మందులను అందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి ప్రియదర్శిని మరియు షేక్ మున్వర్ ఆశ. సైదాబీ ఆశలు పెద్దలు షేక్ సైదా హసీనా నజీర్నిసా సుగుణమ్మ మస్తానమ్మ పార్వతి పాల్గొని ఆయుష్ మందులను పంపిణీ. చేయడం జరిగింది .ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ కాంపౌండర్ పాల్గొన్నారు.

# రాజమండ్రిలో సంత్ రవిదాస్ జయంతి ఉత్సవాల పై మీడియా సమావేశం



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 31, జనసముద్రం న్యూస్ :**
భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వ ఆదేశాల మేరకు జనవరి 31 నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు సంత్ శిరోమణి గురు శ్రీ రవిదాస్ జీ 649వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు తగరం సురేష్ బాబు తెలిపారు. శనివారం రాజమండ్రి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ వారం రోజుల పాటు చేపట్టబోయే వివిధ సేవా కార్యక్రమాల కార్యాచరణను వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మట్టాడి రమణ, జోనల్ ఇంచార్జి దున్నా సుమన్ బాబు, జిల్లా కన్వీనర్ యజ్జల శ్రీనివాస్, కో-కన్వీనర్లు గోలి దుర్గారావు, బట్టు రమేష్, ఎర్రారపు ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపని లో పాల్గొన్న యనమల మదన్మోహన్, షఫీ నాయక్

**లక్కిరెడ్డిపల్లి. జనసముద్రం న్యూస్ జనవరి 31**

లక్కిరెడ్డిపల్లి మండలం అప్ప కొండయ్య గారి పల్లి గ్రామం చింతకుంటపల్లి,గంగనపల్లి గ్రామాలలో ఒక్కరోజు ముందుగానే పింఛన్ పంపిణీ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనుముల మదన్ మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండిసెట్టి నాయక్ పాల్గొని అర్హులైన పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పింఛను పెంచి పేదల జీవితాలలో వెలుగులు నింపారని ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని తెలిపారు. ప్రతి నెల ఒకటో తారీకు తేదీన తెల్లవారక మునుపే లబ్ధిదారుల ఇంటి ముంగిటికే పంపిణీ చేయడంతో పేదల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.





రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడ శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని మండలంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే మంత్రి సోదరులతో చర్చించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలోమార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫినాయక్ మండల కార్యదర్శి అమీర్ భాష గారు,మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ గురుస్వామి వెంకటేశ్వర్లు యాదవ్, బాలి పెద్ద రెడ్డయ్య యాదవ్, కావలి ఆంజనేయులు,

చింతకుంటపల్లి బాబు,బిజెపి కృష్ణయ్య, మహిళా నాయకురాలు లలితమ్మ,ముక్తార్ అహ్మద్, డీలర్ అన్వర్ భాష, రిజ్వాన్, అహ్మద్ అలీ, రెడ్డప్ప రెడ్డి, వేదమూర్తి రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి,గంగన్నపల్లి కిరణ్, సయ్యద్ మసూద్, ఫీల్డ్ అసిస్టెంట్ రమణ,పెండెం రామాంజనేయులు, ఆదిమూలం గంగయ్య, కుర్ర సునీల్,వట్టికాళ్ళ రమణ, సహదేవ,ఎర్రగుడి రాజా, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 112 కాల్‌తో యువకుడి ప్రాణం కాపాడిన పోలీసులు: ఎస్పీ ప్రశంసలు

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 31, జనసముద్రం న్యూస్ :**



డయల్ 112 మరియు పోలీసుల తక్షణ స్పందనతో ఒక యువకుడి ప్రాణం కాపాడబడింది. ఈ ఘటనపై తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ హర్షం వ్యక్తం చేశారు. రాజమండ్రికి చెందిన నర్వా విశ్వతేజ అనే బీటెక్ విద్యార్థి, ఆర్థిక సమస్యల వల్ల మనస్తాపం చెంది గోదావరి నదిలోకి దూకాడు. అంతకుముందు తను చనిపోతున్నట్లు స్నేహితుడికి వీడియో సందేశం పంపాడు. సమాచారం అందుకున్న స్నేహితుడు వెంటనే 112కు కాల్ చేయగా, ఎస్పీ ఆదేశాలతో కొవ్వూరు టౌన్ ఇన్స్పెక్టర్ విశ్వం మరియు సిబ్బంది నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకున్నారు. పడవలు, స్విమ్మర్ల సాయంతో గాలించి యువకుడిని సురక్షితంగా బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణాన్ని కాపాడిన కొవ్వూరు పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజల మెప్పు పొందుతున్న కూటమి ప్రభుత్వం: మంత్రి వాసంశెట్టి సుభాష్



**తూర్పుగోదావరి జిల్లా, రామచంద్రపురం, జనవరి 31, జనసముద్రం న్యూస్ :**

ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమిప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా పరుగులు పెట్టిస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం రామచంద్రపురంలోని కవల సావరం, ముచ్చిమిల్లి ప్రాంతాల్లో ఆయన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. పేద కుటుంబాల్లో ఆనందం కోసం గత 18 నెలలుగా ఒక్క రోజు కూడా ఆలస్యం కాకుండా, అవసరమైతే ఒక రోజు ముందుగానే పింఛన్లు అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల హామీలను నిలబెట్టుకుంటూ ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం 2.0, మెగా డీఎస్సీ వంటి పథకాలను ఏడాదిన్నరలోనే అమలు చేశామన్నారు.

పథకాలు అందుతున్న తీరుపై లబ్ధిదారులతో మంత్రి స్వయంగా మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ మరియు ఇతర కూటమి నేతలు పాల్గొన్నారు.

# సీతానగరం మండలంలో పులి సంచారం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మార్వో శ్రీనివాస్

**తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, జనవరి 31, జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలం చినకొండేపూడి - పెదకొండేపూడి గ్రామాల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు ధృవీకరించారు.

పంట పొలాల్లో పులి అడుగుజాడ లుకనిపించడంతోఅధికారులుశనివారంఅప్రమత్తమయ్యారు. చినకొండేపూడి,పెదకొండేపూడి,చీపురుపల్లి, అచ్చియపాలెం, నాగంపల్లి, పురుషోత్తపట్నంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎమ్మార్వో అంకం శ్రీనివాస్



తెలిపారు.

రాత్రి వేళల్లో ఎవరూ ఒంటరిగా బయటకు రావొద్దని, పొలం పనులకు వెళ్లే రైతులు ఉదయం 8



గంటల తర్వాతే, గుంపులుగా వెళ్లాలని తహశీల్దార్ అంకం శ్రీనివాస్ సూచించారు.

# గురుకులంలో సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం (బాలురు)



**అర్ధవీడు, జనవరి 31 (జనసముద్రం న్యూస్)**

మార్కాపురం జిల్లా అర్ధవీడు మండలంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం (బాలురు)లో 20262027 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు.

ప్రభుత్వం నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయాలలో 5వ తరగతి (ఇంగ్లీషు మాధ్యమం), ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (జూనియర్ సీఈసీ, జూనియర్ ఎంపీసీ ఇంగ్లీషు మాధ్యమం) ప్రవేశాలకు, అలాగే 6వ నుండి 10వ తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి అర్హత గల బాలుర నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

అర్ధవీడు గురుకుల విద్యాలయంలో
5వ తరగతి: 80 సీట్లు
జూనియర్ సీఈసీ: 40 సీట్లు
జూనియర్ ఎంపీసీ: 40 సీట్లు
కోసం ప్రవేశాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ 20-01-2026 నుండి 10-02-2026 వరకు జరుగుతుందని, అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రవేశాలకు సంబంధించిన వివరాలు లేదా సందేహాల కోసం సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల / కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని తెలిపారు.

# శ్రీవారి ప్రసాదంపై విషప్రచారం: కూటమి నాయకులు క్షమాపణ చెప్పాలి - కురసాల కన్నబాబు



**తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ రూరల్, జనవరి 31, జనసముద్రం న్యూస్ :**

తిరుమల శ్రీవారి ప్రసాదంపై కూటమి నాయకులు చేసిన ఆరోపణలు అబద్ధమని నివేదికతో తేలిపోయిందని మాజీ మంత్రి, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు విమర్శించారు.

శనివారం కాకినాడ రూరల్ రమణయ్యపేటలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టారు. సందర్భంగా కన్నబాబు మీడియాతో మాట్లాడుతూ ప్రసాదం కల్తీ జరిగిందంటూ చంద్రబాబు మరియు కూటమి నాయకులు చేసిన దుష్ప్రచారం ప్రజలకు అర్థమైందని, ఎన్ డి డి బి రిపోర్ట్ వారికి చూపించి బుద్ధి చెప్పాలన్నారు. దేవుడి విషయంలో రాజకీయం చేసినందుకు కూటమి నాయకులు, వారికి మంచి బుద్ధి ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసినందుకు కూటమి నేతలు వెంటనే దేవదేవునికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేనన్య మినిస్ట్రీస్ సేవలతో పేదలకు లబ్ది

## కొయ్యలగూడెం మండలం పొంగుటూరు గ్రామంలో వితంతువులకు మిషన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం.

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, జనవరి 31,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం గ్రామంలో కెనన్య మినిస్ట్రీస్ సేవలతో మండలంలోని పేద ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతోందని సర్పంచ్ పసుపులేటి రాంబాబు, మాజీ సర్పంచ్ కాసగాని వెంకటలక్ష్మిలు పేర్కొన్నారు. శనివారం పొంగుటూరు గ్రామంలో వితంతువులైన పేదలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనాధ మరియు దివ్యాంగబాలలకు,వితంతువులకు, వృద్ధులకు కెనన్య




మినిస్ట్రీస్ కల్పవృక్షం వంటిదని హెల్పింగ్ హాండ్స్ డైరెక్టర్ మల్లీపూడి సువర్ణరాజు ప్రేమలత దంపతులు పేర్కొన్నారు. దాతలసహాయంతో ప్రతి6నెలలకు ఒకసారి ఇరవైమందికి పైగా వితంతువులకు కుట్టు మిషన్ల పంపిణీ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమం స్ఫూర్తినందిస్తోంది అన్నారు. అనాధ బాలలకు వృద్ధులకు ఈ సందర్భంగా పౌష్టికాహార పద్ధతి కార్యక్రమం నిర్వహించారు.

మల్లిపూడి సువర్ణ రాజు ప్రేమలత దంపతులను పాస్టర్స్ అసోసియేషన్, ప్రజా ప్రతినిధులు ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.

కాశగాని గోఖలే, నిమ్మగడ్డ కిషోర్, గేలం సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 31:**

స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో మాచర్ల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో డ్రాయింగ్ మరియు వ్యాసరచన పోటీలు జరిగాయి. గెలుపొందిన విద్యార్థులకు మాచర్ల పురపాలక సంఘ కమిషనర్ డి.వేణుబాబు ద్వారా నోటు పుస్తకాలు, షీల్డ్స్, మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకం నివారించాలని, స్వచ్ఛతను పాటించాలని సూచించారు. వస్త్ర మరియు జూట్ తో తయారుచేసిన సంచులను వాడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ.ఉషారాణి,ఏఐఐఎల్ ఎస్ గవర్నమెంట్ జిల్లా కోఆర్డినేట్ కే.శివ భారతి, ఏఈపి గౌతమి మరియు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి అంబటి.రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి

## ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**జనసముద్రం న్యూస్,కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, జనవరి 31,**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, గౌరవనీయులు నారా.చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత, అసభ్య వ్యాఖ్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఒకప్పుడు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి స్థాయిని పూర్తిగా మరిచి, సభ్య సమాజం తలదించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని బూతులు తిట్టడం అత్యంత దిగజారుడు రాజకీయానికి నిదర్శనం,

ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్థానం ఉన్నా, అవి సంస్కారబద్ధంగా, గౌరవప్రదంగా ఉండాలి. వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం ప్రజా జీవితంలో ఉన్ననాయకులకు ఏమాత్రం శోభించవు. ఇటువంటి వ్యాఖ్యలతో అంబటి రాంబాబు తన రాజకీయ అవగాహన స్థాయిని, సంస్కార రాహిత్యాన్ని ప్రజల ముందు మరోసారి బయట పెట్టుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు పై ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం కేవలం రాజకీయ దౌర్భాగ్యమే కాకుండా, ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య. ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఇటువంటి నీచ వ్యాఖ్యలను ఖండించాలి. అంబటి రాంబాబు వెంటనే తన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేస్తున్నాము.

# నేడు 01-02-2026 ఆవులు కుంట రాములమ్మ 13, వ వర్ధంతి సందర్భంగా అన్నదానం

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జనవరి 31**



ఆంధ్రప్రదేశ్ రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు, గ్రామపంచాయతీ పాపి రెడ్డి పల్లి సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు కీర్తిశేషులు ఆవులకుంట. రాములమ్మ తనయులు ఆవులు కుంట. రమణయ్య, ఆవులు కుంట సుబ్రహ్మణ్యం, ఆవులు కుంట వెంకటేష్, ఆవులు ఆవుల కుంట, సిద్దయ్య, మరియు కుమార్తె పుల్లగంటి .వెంకటరత్నమ్మ మొదలగువారు నేడు 01.02.2026 ఆదివారం రోజున ప్రత్యేక అన్నదానం వీరి చేతుల మీదుగా వడ్డించనున్నారు ఆశ్రమంలోని చిన్నారులు బాల బాలికలు, దివ్యాంగులు,వృద్ధులు మొదలగువారు ఆకలి తీర్చుకోమన్నారు.

సమాజంలో ప్రతి ఒక్కరూ పిల్లల పుట్టిన రోజులకు పెద్దల పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించవలసిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు

జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం9703105755, 9030068619, 7382868619, 85010084,9440883354,9052577732,7286074487.

# పెద్ద మస్జిద్ అధ్యక్షుడిగా రియాజ్ ఖాన్

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, జనవరి 31,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం గ్రామంలో పెద్ద మస్జిద్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎస్కే రియాజ్ ఖాన్ కొయ్యలగూడెం జామియా మస్జిద్ (పెద్ద మస్జిద్) అధ్యక్షుడిగా ఎస్కే రియాజ్ ఖాన్ ఎన్నికయ్యారు. మస్జిద్ కమిటీ గౌరవాధ్యక్షుల సమక్షంలో సభ్యులంతా ఏకగ్రీవంగా రియాజ్ ఖాన్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ మసీదు అభివృద్ధికి అదేవిధంగా ఖబరిస్తాన్ లో మౌలిక వసతుల కల్పన అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. త్వరలోనే పూర్తిస్థాయి కమిటీని నియమించి మస్జిద్ కమిటీ ద్వారా పేద ముస్లింలకు విద్య వైద్య పరంగా,సేవలందిస్తామని తెలిపారు. రియాజ్ ఖాన్ ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,ఫిబ్రవరి,01,2026

## 24వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 31;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలోని 24వ వార్డులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజికవర్గ తెలుగు యువత కోమటి వీరు, 55వ బూత్ ఇంచార్జ్ పుర్రు నాగేశ్వరరావు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.

## ముఖ్యమంత్రి, పై వైసీపీ నేత అంబటి రాంబాబు , అసభ్య వ్యాఖ్యలను ఖండిస్తున్నాను. నవీన్ కుమార్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 31**

ఒకప్పుడు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి స్థాయినిపూర్తిగామరిచి, సభ్య సమాజం తలదించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రిని బూతులు తిట్టడం అత్యంత దిగజారుడు రాజకీయానికి నిదర్శనం. అని రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి తెలిపాడు

ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్థానం ఉన్నా, అవి సంస్కారబద్ధంగా, గౌరవప్రదంగా ఉండాలి. వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం ప్రజా జీవితంలో ఉన్న నాయకులకు ఏమాత్రం శోభించవు. ఇటువంటి వ్యాఖ్యలతో అంబటి రాంబాబు తన రాజకీయ అవగాహన స్థాయిని, సంస్కార రాహిత్యాన్ని ప్రజల ముందు మరోసారి బయటపెట్టుకున్నారు.

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పై ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం కేవలం రాజకీయ దౌర్భాగ్యమే కాకుండా, ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య. ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఇటువంటి నీచ వ్యాఖ్యలను ఖండించాలి.

అంబటి రాంబాబు వెంటనే తన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో అయినా రాజకీయ హద్దులు, సంస్కారాలు పాటించాలని డిమాండ్ చేస్తున్నాను.

## 10వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 31;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 10వ వార్డు లో ఫిబ్రవరి నెల తాలూకా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు 1వ తేదీ ఆదివారం రావటం తో జనవరి 31 శనివారం రోజునే పంపిణీ చేయటం జరిగింది.

ఈ కార్యక్రమంలో 10వ వార్డు టీడీపీ మహిళా నాయకురాలు వేముల మంగమ్మ, సచివాలయం సిబ్బంది పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేశారు.

## 4 న మండల సర్వసభ్య సమావేశం



**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 1:**

పుల్లలచెరువు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 4వ తేదీ ఉదయం11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మరియదాసు తెలిపారు. ఎంపీపీ కందుల వెంకటయ్య అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎంపీటీసీలు , సర్పంచ్ లు తప్పనిసరిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. మండల స్థాయి అధికారులు సమావేశానికి పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

## 17వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 31;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని17వ వార్డులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ మాజీ ఛైర్మన్ పోలూరి నర్సింహారావు, బూత్ కన్వీనర్ వేణు, సచివాలయం ఉద్యోగి దివ్య, విఆర్ఓ వనిత,టిడిపి నాయకులు సిహెచ్. ఆంజనేయులు పలువురు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేసిన అంజయ్య



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జనవరి 31;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పంగులూరు అంజయ్య పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అంజయ్య తో పాటు సచివాలయం సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు పై మండిపడ్డ మల్లెల, కొమెర



**జనసముద్రంన్యూస్,మాచర్ల, జనవరి 31;**

మాచర్ల పట్టణంలోని కొమెర దుర్గారావు ఆఫీస్ వద్ద అంబటి రాంబాబు పై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు కౌంటర్ ఇచ్చి ఆయనపై మండిపడ్డారు.

## అన్నమయ్య జిల్లా లో 'విజిబుల్ పోలీసింగ్'

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 31:**

కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ సూచనల మేరకు, జిల్లా వ్యాప్తంగా 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని పోలీసులు పటిష్టంగా అమలు చేశారు.

నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ గంజాయి వంటి అక్రమ రవాణా జరగకుండా ఉండేందుకు వాహనాలను తనిఖీ చేశారు.

హెల్మెట్/సీట్ బెల్ట్ ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్‌పై రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై జరిమానాలు విధించడం జరిగింది.

తెలియని లింకులు క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని ప్రజలకు సూచించారు. మహిళలకు రక్షణ కల్పించే చట్టాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.

ప్రజలకు భద్రతకు సంబంధించిన ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.


## నయనానందకరం.. శ్రీ లక్ష్మీనరసింహుని కల్యాణం.. పరవశించిన భక్తజనం



శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణం.



పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న ఆలయ అనువంశిక ధర్మకర్త, ఆలయ ఈవో,ఏఎంసీ చైర్మన్.



శ్రీ లక్ష్మీనరసింహస్వామి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 31 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దత్తత దేవాలయమైన ఐఎస్. జగన్నాథపురం సుందరగిరిపై కొలువైన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణం కొండ దిగువనున్న కల్యాణ మండపంలో నిర్వహించారు. నరసింహుని కల్యాణం అత్యంత వైభవంగా శనివారం జరిగింది. ఈ సందర్భంగా కల్యాణ వేదికను వివిధ పుష్పాలతో అత్యంత సర్వాంగ సుందరంగా అలంకరించారు.

సకల కల్యాణ గుణ పరిపూర్ణుడైన దేవదేవుడు వరదహస్తుడై ఆశీర్వదించిన వేళ.. స్వామివారి కరుణాకటాక్ష వీక్షణలకై భక్తజనం పోటెత్తిన సమయాన వేదమంత్రోచ్ఛారణల నడుమ దిక్కులు పిక్కటిల్లేలాఓంనమోనారసింహాయఅంటూనామస్మరణలు మిన్నంటిన శుభసమయాన.. జగత్కల్యాణం అందర్నీ ఆనందపారవశ్యంతో ముంచెత్తింది.అపూర్వ ఘట్టం భక్త హృదయాల్లో ఆధ్యాత్మిక వైభవాన్ని నింపింది. సుందరగిరి పులకరించింది..

కల్యాణ మహా ఘట్టాన్ని చూసిన భక్తుల హృదయం పరవశించింది.. దేవస్థానం తరపున ఆలయ అనువంశిక ధర్మకర్త నివృత రావు, ఆలయ ఈవో యర్రం శెట్టి. భద్రాజీ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించగా, రాష్ట్ర ప్రభుత్వం తరపున గోపాలపురంఏఎంసీ చైర్మన్ యుద్ధనపుడి బ్రహ్మరాజు పట్టు వస్త్రాలను సమర్పించారు.

అనంతరంస్వామివారినిదర్శించుకునితీర్థప్రసాదాలను స్వీకరించారు.ఆలయఅధికారులుభక్తులకుఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## అంబటి ని తక్షణం అరెస్ట్ చేయాలి.. రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య.



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జనవరి 31:**

మాజీ మంత్రి మాజీమంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును నీచంగా తిట్టడమే కాకుండా సభ్య సమాజం అసహ్యించుకొనే విధంగా ఆయన మాతృమూర్తిని సైతం అసభ్య పదజాలంతో దూషించడం వైసిపి క్రిమినల్ మార్కు రాజకీయానికి ఒక పరాకాష్టైన సంఘటన. తక్షణం అంబటి రాంబాబును అరెస్ట్ చేయాలని రాజంపేట నియోజవర్గం ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం సీనియర్ నాయకుడు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య విజ్ఞప్తి చేశారు. ఒంటిమిట్టలో ఆయన విలేకరులతో మాట్లాడుతూకల్తీ నెయ్యి వ్యవహారంలో గత వైయస్సార్ ప్రభుత్వ తప్పిదాన్ని సిట్ నివేదించడంతో ,హిందూ సమాజం మొత్తం వైఎస్ఆర్ పార్టీ అవినీతి వ్యవహారాన్ని తీవ్రంగా ఖండించడంతో దిక్కుతోచనీ వైఎస్ఆర్ పార్టీ ఆంబోతు అంబటి లాంటి వారిని రంగం లోకి దించి ప్రజల్లో శాంతిభద్రతల పరిస్థితి ఏర్పడే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఆ పార్టీ దుర్మార్గపు రాజకీయానికి ఒక మచ్చుతునక. 2019 నుంచి 24 వరకు 63 లక్షల కేజీల కల్తి నెయ్యి తో 20 కోట్ల లడ్డూలు తయారుచేసి వెంకటేశ్వర స్వామి వారి భక్తులకు తీరని అపచారం చేయడం దుర్మార్గం. తద్వారా 250 కోట్లు లబ్ధి పొంది ఈరోజు సిట్ వేదికలో కల్తీ జరిగినట్టు ఎలాంటి ఆధారాలు లేవని వైయస్సార్ పార్టీ పేటీఎం బ్యాచ్ మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేయడం వారి నీచాతి నీచమైన రాజకీయానికి ఒక నిదర్శనం. అంతేకాకుండా ఇటీవల వైఎస్ఆర్ పార్టీ మాజీ పార్లమెంట్ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి మద్యం వ్యవహారంలో అంతిమ లబ్ధిదారుడు ఎవరనే విషయంలో సిట్ ముందు కీలక సమాచారాన్ని బహిర్గతం చేసినట్లు వార్తలు రావడంతో వైఎస్ఆర్ పార్టీ ఒక వ్యూహం ప్రకారం రాష్ట్రంలో మాజీ మంత్రులను ఆ పార్టీ నాయకులను రెచ్చగొట్టి శాంతి భద్రతల పరిస్థితులు తలెత్తే విధంగా ఆ పార్టీ వ్యవహరిస్తోంది. చేసిన తప్పుల నుంచి ప్రజలను మభ్యపరచాలని చూడడం వైఎస్ఆర్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని కొమరా వెంకట నరసయ్య విమర్శించారు. తక్షణం రెచ్చగొట్టే నాయకులను అదుపులోకి తీసుకొని ఈ ప్రభుత్వంపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పై ప్రజలు విశ్వాసం కోల్పోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ అధిష్టానానికి వెంకట నరసయ్య విజ్ఞప్తి చేశారు.

## వ్యాకుల పాద యాత్రలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్న క్రైస్తవ విశ్వాసులు



**జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,ఫిబ్రవరి1**

పరిశుద్ధ పాప పరిహార పాదయాత్ర హోలీ క్రాస్ చర్చ్ గాజువాక విచారణ సంఘం సభ్యులు & మరియదళం సభ్యులు గాయక బృందం యువతి యువకులు ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం. పాత గాజువాక నుండి వ్యాకుల మాత దేవాలయం కొత్తవలస కొండ దాబాలు వరకు వెళ్లారు. వడ్లపూడి, ఉక్కు నగరం, మల్కాపురం, కోట నరవ, విచారణ సభ్యులు పాల్గొన్నారు. గాజువాక రోమన్ క్యాథలిక్ (ఆర్ సి యం) చర్చ్ ఫాదర్ ఆర్జీ ప్రకాష్ జెండా ఊపి ప్రారంభించారు. పరిశుద్ధ పాప పరిహార పాదయాత్ర భక్తిశ్రద్ధలతో ప్రభు నామస్వరం స్మరిస్తూ దేవుని దీవెనలు మరియ తల్లి ఆశీస్సులు అనుగ్రహాలు దండీగా మొండు గా పొందాలని కోరుకున్నారు. తలనీలాలు సమర్పించుకునే భక్తులు పై దోపిడీ జరుగుతుందని పలువురు భక్తులు చెబుతున్నారు,,టోకెన్ కి 80రూపాయలు వసూల్ చేస్తున్నారనీ తాము మరలా తలనీలాలు సమర్పించుకున్నతరువాత క్షురకులు 50రూపాయిలు వసూలు చేస్తున్నట్లు చెబుతున్నారు,,

తాము క్షూరకులాను తాము ప్రశ్నించగా టోకెన్ కి వసూల్ చేసే 80రూపాయల్లో తమకు నయా పైసా ఇవ్వరనీ తలనీలాలుసమర్పించే భక్తులు ఇచ్చే 50రూపాయిలు మాత్రమే తమకు అందుతాయనీ చెబుతున్నారు,,తలనీలాలు రూపంలో దోపిడి జరుగుతుందని పలువురు భక్తులు చెబుతున్నారు,,

## "కూటమి ప్రభుత్వం పాలన అరాచక పరిపాలన" అంబటి రాంబాబు ఇంటిపై జరిగిన దాడిపై మండిపడ్డ వడ్డి రఘురామ్.




**తాడేపల్లిగూడెం: (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

మాజీమంత్రి అంబటి రాంబాబు ఇంటిపై జరిగిన దాడిపై మండిపడ్డారు తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు. ఆయన పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం వైస్సార్ సీపీ కార్యాలయం నుండి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలన అరాచక పరిపాలన చేస్తున్నారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి మీద వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అధికారన్నీ అడ్డుపెట్టుకుని వైసీపీ నాయకులను ఇబ్బందులు పెట్టడానికి చూస్తున్నారన్నారు.

కలియుగ దైవం మీద అపహాస్యం చేసే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని, దానికి వైసీపీ నాయకులు ఏమైనా చేసారా అంటూ ప్రశ్నించారు. ఈరోజు కూటమి ప్రభుత్వం వేసిన సిట్ మీద కూడా నమ్మకం లేదా అన్నారు. లడ్డులో కల్తీ లేదని సిట్ ఇచ్చిన రిపోర్టు మీద నమ్మకం లేదా అంటూ ఎద్దేవా చేశారు. ఈరోజుఅంబటిరాంబాబునిజాలు మాట్లాడుతున్నారని ఆయన ఇంటి మీద దాడులు చేయడం హేయమైన చర్య అని దుయ్యబట్టారు. ఈరోజు చేస్తున్న చర్యకు ప్రతిచర్య ఉంటుందని ఈ కూటమి ప్రభుత్వం మర్చిపోకూడదన్నారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు మా అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఎంతో సంయమనం పాటిస్తున్నారూ అంతే కాని చేతకాక కాదన్నారు. అంబటి రాంబాబు ఒక కాపు సామాజిక వర్గమని,. అంటే ఈ రాష్ట్రంలో ఉన్న కాపు సామాజిక వర్గానికి ఏమి మర్యాద ఇస్తున్నారన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ ఇప్పుడు అదే అమలు చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి గుడ్ బుక్ రాజ్యాంగం కావాలనే చెప్తున్నారన్నారు. ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మీద పెరుగుతున్న వ్యతిరేకత చూసి, ఓర్వలేకపచ్చమూకలుదాడులకుపాల్పడుతున్నాయన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని,. ఆ కలియుగ దైవం చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

## కారంపూడి లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ :పాల్గొన్న కటికల బాలకృష్ణ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జనవరి 31;**

మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగా కారంపూడి పట్టణం లో ఎన్టీఆర్ బిసి కాలనీ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో భాగంగా సచివాలయ సిబ్బంది తో కలసి కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.

# గంజాయి కేసులో కీలక నిందితుడి అరెస్ట్

## మొలకలచెరువు పోలీసుల చాకచక్యం

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 31:**
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లాలో గంజాయి మరియు మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో మదనపల్లె డిఎస్పీ ఎస్.మహేంద్ర పర్యవేక్షణలో, మొలకలచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ సి. వెంకటేసులు మరియు పి.టి.యం. ఎస్ఐ బి. పరమేష్ నాయక్ బృందం శనివారం ఉదయం నిందితుడిని అరెస్ట్ చేశారు.

**అరెస్ట్ వివరాలు:**
శనివారం ఉదయం 9:30 గంటల సమయంలో మొలకలచెరువు రైల్వే స్టేషన్ సమీపంలోని చింత చెట్టు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
తనిఖీ చేయగా అతని వద్ద దాదాపు 2 కేజీల ఎండు గంజాయి లభించింది. నిందితుడిని అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలానికి చెందిన కొర్ర అర్జున్ (35) గా గుర్తించారు.

**కేసు నేపథ్యం....**

**పాత సంబంధం:**
2024 జనవరిలో మదనపల్లెకు చెందిన ఓబులేసు (అలియాస్ శాంసంగ్) అనే వ్యక్తి నిందితుడు అర్జున్ వద్దకు వెళ్లి 110 కేజీల గంజాయి కోసం ఒప్పందం కుదుర్చుకున్నాడు.

**లావాదేవీలు:**
దీని కోసం ఓబులేసు లక్ష రూపాయల అడ్వాన్స్ కూడా చెల్లించాడు. ఒప్పందం ప్రకారం నిందితుడు 110 కేజీల గంజాయిని అప్పగించగా, మిగిలిన సొమ్మును తర్వాత అకౌంట్‌లో వేస్తానని ఓబులేసు నమ్మబలికాడు.

**నేటి అరెస్ట్:**
అయితే ఓబులేసు నుండి రావాల్సిన మిగిలిన



డబ్బుల కోసం వేచి చూస్తున్న క్రమంలో, ఈరోజు మొలకలచెరువు సమీపంలో పోలీసులకు దొరికిపోయాడు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.
"జిల్లాలో గంజాయి విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుంది." అని ఎస్పీ పేర్కొన్నారు.

# బిసి బాలికల కళాశాల వసతి గృహ అధికారిని విధులలో నుంచి తొలగించాలి..

## తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం డిమాండ్.

**మిర్యాలగూడ పట్టణం.జనవరి 31.(జనసముద్రం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం మిర్యాలగూడ కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కి బాలికల కళాశాల వసతి గృహ అధికారిని విధులలో నుంచి తొలగించాలని వినతిపత్రం అందచేశారు,
అనంతరం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో బీసీ బాలికల కళాశాల వసతి గృహ అధికారి గత మూడు నెలల క్రితం నల్లగొండకు బీసీ బాలికల కళాశాల వసతి గృహకు డిప్యుటేషన్ ఇవ్వాలని బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ హైదరాబాద్ నుంచి ఆదేశాలను తెప్పించుకొని నల్లగొండ జిల్లా కలెక్టర్ తో ఆదేశాలు వచ్చిన తర్వాత తిరిగి నేను నల్లగొండకు డిప్యూటేషన్ తో వెళ్ళను మిర్యాలగూడ లోనే ఉంటానంటూ




విద్యార్థులను నాకోసం నిరసనలు చేయాలంటూ విద్యార్థులకు లేనిపోని మాటలు చెప్పి విద్యార్థులను ఉసి గోలిపి అన్నం తినకుండా వసతి గృహంలో ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థులను ధర్నాల సైతం చేయాలని బీసీ బాలికల సంక్షేమ వసతి గృహ అధికారి చెప్పడం దుర్మార్గమని బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాలను మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాలు లెక్కచేయకుండా మిర్యాలగూడ హాస్టల్ కి నేనే ఉంటాను అంటూ బీసీ సంక్షేమ శాఖను అబాసుపాలు చేస్తున్న మిర్యాలగూడ బీసీ కళాశాల బాలికల వసతి గృహాధికారిని తక్షణమే విధులలో నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం తరుపున డిమాండ్ చేస్తున్నామని జిల్లా స్థాయి అధికారులను డివిజన్స్ అధికారులను లెక్కచెయకుండా వున్న బీసి బాలికల కళాశాల వసతి గృహ అధికారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పరీక్షల సమయంలో విద్యార్థులుఇబ్బందిపడేప్రమాదంఉందని అన్నారు,
ఇట్టి కార్యక్రమంలో లావూరి రామారావు,సూర్య నాయక్,హుస్సేన్ నాయక్,రాజు నాయక్,తాళ్లపల్లి ప్రభుదేవా,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసమానతల సమాజంలో గద్దర్ ది అసామాన్య పోరాటం

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 31**
అసమానతల సమాజంలో గద్దర్ తన జననం నుంచి మరణం వరకు అసామాన్య పోరాటం సాగించారని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి రొడ్డ రామచంద్రం అన్నారు,
ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా మాల మహానా డు ఆధ్వర్యంలో
ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్లో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లుఅర్పించారు
ఈ సందర్భంగా రోడ్డ రామచంద్రం మాట్లాడుతూ 1949లో నిరుపేద కుటుంబంలో జన్మించిన గద్దర్ పాలకులు భూస్వాముల అణచివేత, దోపిడీని ధిక్కరించారని నూనూగు మీసాల వయసు నుంచే బీఆర్ అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రలను అర్థమయ్యేరీతిలో ఒగ్గు కథలు, బుర్ర కథల రూపంలో వినిపించి మట్టి మనుషుల్లో చైతన్యం రగిలించారు. గోసి, గొంగళి, కాళ్లకు గజ్జెలు, చేతి కర్ర, ఎర్రజెండా కలగలిపిన ఆహార్యంతో గద్దర్ ఒక ట్రెండ్‌ను సృష్టించారన్నారు, 'అమ్మా తెలంగాణమా.ఆకలి కేకల గానమా' పాటలో



ఒకవైపు ఆవేదన చెందుతూనే, మరోవైపు 'ఎట్టోళ్ల మట్టి చిప్పవు గాయిదోళ్ల గంగ్ర గొడ్డలివి' అంటూ తిరుగుబాటును నేర్పడం గద్దర్‌కే చెల్లిందన్నారు ప్రభుత్వమిచ్చే నంది అవార్డు'ను తిరస్కరించి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారనీ అన్నారు. జీవితమంతా ప్రజా పోరాటాల్లో గడిపిన గద్దర్‌ను రాజ్యం 75 ఏండ్ల వయస్సు వరకు 32 పోలీసు కేసులతో వెంటాడింది. తుపాకీ గుండ్లను ఎదుర్కొన్న గద్దర్ నన్నూ గన్న తల్లూలారా, తెలుగూ తల్లి పల్లెల్లారా.మీపాటనై వస్తున్నానమ్మో మా అమ్మాల్లారా' అంటూ ప్రజల వెంట నడిచారు.నక్సల్, మావోయిస్టు ఉద్యమ పంథాలో నడిచిన గద్దర్ 70 ఏండ్లు నిండాక తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు,
భారత రాజ్యాంగమే మనకు రక్ష.ఓట్ల విప్లవానికి సిద్ధం కావాలంటూతన జీవిత చరమాంకంలో పిలుపునివ్వడంఅంటే బహుజనులను రాజ్యాధికారం వైపు పయనించమన్నట్టే. అదే ఆయన చివరి సందేశంగా భావించాలన్నారు,
తన జీవిత కాలమంతా పోరుబాటలో నడిచిన గద్దర్ 2023, ఆగస్టు 6న అనారోగ్యంతో తుదిశ్వాసను విడిచారన్నారు,
ప్రతిభావంతులకు గద్దర్ అవార్డులను ప్రభుత్వం ప్రకటించడంజయంతివర్ధంతివేడుకలనుఅధికారికంగా ప్రభుత్వము నిర్ణయించడం పట్ల సి ఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు,
ఈకార్యక్రమంలోమాల మహానాడు నియోజకవర్గం ఇన్చార్జి ఎడ్ల రాజ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జంగ బుచ్చి రెడ్డి, బాబు, నెమలికొండ సత్తయ్య , రవి, నరేష్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొని గద్దర్ కు నివాళులర్పించారు

# మనిషా విద్యానికేతనందు ఘనంగా స్కూల్ డే కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా ఎస్ఐ శోభ










**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 31**
లక్కిరెడ్డిపల్లె మండలంలో స్థానికంగా ఉన్నటువంటి మనీషా విద్యానికేతన్ నందు శనివారం ఘనంగా స్కూల్ డే ఫంక్షన్ ఏర్పాటు చేశారు స్కూల్ యాజమాన్యం ఈ కార్యక్రమం తో పాటు తొమ్మిది పది తరగతుల పిల్లలకు ఫేర్వెల్ డే ఫంక్షన్ కూడా జరిపారు ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి ఎస్సై శోభ మాట్లాడుతూ పిల్లలు శ్రద్ధగా చదువుకోవాలని చదువుతోపాటు మీకు ఇష్టమైనటువంటి ఆటల్లో కూడా రాణించాలని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు అలాగే తల్లిదండ్రులను పెద్దలను గౌరవించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటూ ఉల్లాసంగా గడిపారు ఈ కార్యక్రమం అనంతరం ఎస్సై శోభాను స్కూల్‌యాజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కలిసి సన్మానించారు ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం చైతన్య రెడ్డి, దంపతులు, స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# వినుకొండ రోడ్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ

**జనసముద్రంన్యూస్,కారంపూడి, జనవరి 31;**
కారంపూడి పట్టణంలోని వినుకొండ రోడ్ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు తండా మస్తాన్ జానీ అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు.



# చెన్నకేశవ కాలనీ ఐదో వార్డులో

## జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 31;**
మాచర్ల పట్టణం లోని 5వ వార్డు చెన్నకేశవ కాలనీ లో శనివారం అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేశారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు మాదినేటి శాంతి, టీడీపీ నాయకులు ఆలేటి వాసు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గారి నాయకత్వంలో

## ఎన్టీఆర్ భరోసా రెడ్డిగూడెంలో పంపిణీలో పాల్గొన్న నాగేశ్వరరెడ్డి"



**జనసముద్రంన్యూస్, జనవరి 31;**
మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం పేదల జీవితాల్లో భరోసా నింపుతోందని టిడిపి నాయకుడు, పేదల సహాయకుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు.
రెడ్డిగూడెం మండల కేంద్రంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఇది కేవలం పథకం కాకుండా పేద కుటుంబాలకు నెలనెలా అందుతున్న ప్రభుత్వ సహాయమని తెలిపారు. ఈ పథకం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు వంటి బలహీన వర్గాలకు జీవనాధారంగా మారిందన్నారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

# సామాజిక పెన్షన్లు పంపిణీలో ప్రత్యేక చొరవ

## మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్

**అక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 31**
అన్నమయ్య జిల్లా సామాజిక పింఛను మంజూరులో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తుందని అందుకు నిదర్శనమే లక్కిరెడ్డిపల్లి టౌన్ లో నివాసం ఉండు భాగ్యలక్ష్మి భర్త అనారోగ్యంతో చనిపోయిన నెలరోజులకే కూటమి ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసి 31వ తేదీకి పెన్షన్ డబ్బులు అందజేశారని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండల పరిధిలోని పెన్షన్ మంజూరు లోని ఇతర సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరులు



మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సహకారంతో సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు

# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి.



**మైలవరం జనవరి 31: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరంలో ఏపీ వై ఎస్ ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి. గన్నవరం లో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.సైన్స్ అండ్ టెక్నాలజీ మాజీ చైర్మన్ డాక్టర్ ప్రభావతి కుమారుడు అనురాగ్, హర్షితల వివాహం శనివారం గన్నవరంలో జరిగింది.
ఈ కార్యక్రమానికి ఏపీ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు కలిసిమెలిసి పిల్లాపాపలతో ఉండాలని ఆశీర్వదించారు.

# చౌడేశ్వరి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు 70000 నగదు, వెండి అపహరణ

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 31**
లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేట గ్రామానికి సమీపంలో ఉన్నటువంటి చౌడేశ్వరి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి ఉండి నీ పగలగొట్టి సుమారు 70000నగదువెండి మరియు వస్తువులను దూసుకెళ్లారు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు బృందంతో ఆధార సేకరిస్తూ దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు
తొందర్లో దొంగలను పట్టుకుంటామని భీమా వ్యక్తం చేశారు పోలీసులు



# రెంటచింతల 10వ వార్డులో జరిగిన


## యన్ టి ఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, రెంటచింతల, జనవరి 31;**
ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో భాగంగా పల్నాడు జిల్లా రెంటచింతల మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ మర్రి రాజకుమార్ అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు.

# వీరనారాయణపురంలో విషాదం కెనాల్‌లో పడి ఐదేళ్ల బాలుడు మృతి

**ఎల్కతుర్తి జనవరి 31(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వీరనారాయణపురం గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చదరం ప్రశాంత్ కుమారుడు శశివర్ధన్ (5) ఆడుకుంటూ ప్రమాదవశాత్తు గ్రామ సమీపంలోని చిన్న కెనాల్ (డీబీఎం23)లో పడిపోయి మృతి చెందాడు.
సమాచారం అందుకున్న గ్రామస్తులు వెంటనే బాలుడిని బయటకు తీసి, సహాయం చేసేందుకుప్రయత్నించినప్పటికీ అప్పటికే బాలుడు మృతి చెందినట్లు తెలిసింది. ఈ హృదయ విదారక ఘటనతో గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది.
బాలుడి తల్లిదండ్రులు ప్రశాంత్ కుటుంబాన్ని పరామర్శించిన గ్రామస్తులు తీవ్ర సంతాపం తెలిపారు. చిన్నారి మృతితో కుటుంబంలో తీరని విషాదం నెలకొంది.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram